RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 20 మంగళవారం 26 - 08 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

# 'ఆక్స్‌ఫర్డ్' స్థాయిలో 'ఓయూ' అభివృద్ధి

- రూ.1,000 కోట్లు ఖర్చు పెట్టడానికి సిద్ధం
- ఉస్మానియా వర్సిటీలో రూ.90 కోట్లతో నిర్మించిన భవనాలు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- కొత్తగా డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌కు శంకుస్థాపన
- గతంలో కళకళలాడిన ఉస్మానియా యూనివర్సిటీ ప్రస్తుతం కళా విహీనంగా మారిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు
- దేశానికి అతిపెద్ద సంపద యువతేనని, ఉస్మానియా వర్సిటీ చదువులకే కాకుండా పరిశోధనలకు వేదిక కావాలని ఆకాంక్షించారు
- యువ నాయకత్వం దేశానికి అవసరం ఉందని వ్యాఖ్య
- మళ్లీ 15 రోజుల్లో కోదండరాం ఎమ్మెల్సీ అవుతారని ప్రకటించారు



గతంలో కళకళలాడిన ఉస్మానియా యూనివర్సిటీ ప్రస్తుతం కళా విహీనంగా మారిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఓయూలో రూ.90 కోట్లతో నిర్మించిన వసతి గృహ భవనాలను ఆయన ప్రారంభించారు. వాటికి దుందుభి, భీమా వసతి భవనాలుగా నామకరణం చేశారు. కొత్తగా డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌కు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం పాల్గొన్నారు. ఉస్మానియా వర్సిటీని సందర్శించాలని వీసీ ఆహ్వానించారని, అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాలని కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. - మిగతా 2 లో

# దమ్ముంటే దొంగ ఓట్ల లెక్క తేల్చండి

- కాంగ్రెస్‌కు డీకే అరుణ సవాల్
- తెలంగాణలో దొంగ ఓట్లతోనే బీజేపీ ఎంపీలు గెలిచారన్న టీపీసీసీ అధ్యక్షుడు
- మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలతో వివాదం
- అధికార మదంతో కాంగ్రెస్ నేతల అడ్డగోలు మాటలని అరుణ విమర్శ



తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సాధించిన 8 స్థానాలు దొంగ ఓట్ల పుణ్యమేనంటూ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఈ ఆరోపణలపై మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మహేశ్ గౌడ్ వ్యాఖ్యలను ఖండించిన ఆమె... కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే దొంగ ఓట్ల వ్యవహారాన్ని - మిగతా 2 లో

## బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు ఆలూరి విజయభారతి

- బీఆర్ఎస్‌లో తిరిగి చేరిన బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు ఆలూరు విజయభారతి
- రెండేళ్ల క్రితం పార్టీని వీడటం పొరపాటని అంగీకారం
- గతంలో తీసుకున్న నిర్ణయం పట్ల క్షమాపణ కోరిన నేత
- కమలం పార్టీకి రాజీనామా చేసి గులాబీ కండువా కప్పుకున్న విజయ భారతి




# క్యాన్సర్ మందులపై జీఎస్టీ తగ్గింపు

- క్యాన్సర్, ఇతర కీలక మందులపై జీఎస్టీ తగ్గింపు నిర్ణయం
- ప్రభుత్వ చర్యను ప్రశంసించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్
- లక్షలాది మంది రోగులకు వైద్యం అందుబాటులోకి వస్తుందని వెల్లడి
- పలు ఔషధాలపై పన్ను 12 శాతం నుంచి 5 శాతానికి, కొన్నింటిపై సున్నాకు తగ్గింపు
- వైద్య పరికరాలు, ఆసుపత్రి బెడ్లపైనా జీఎస్టీ తొలగించాలని విజ్ఞప్తి
- ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రశంసిస్తూనే, రోగులపై భారాన్ని మరింత తగ్గించేందుకు మరిన్ని చర్యలు తీసుకోవాలని ఐఎంఏ కోరింది
- ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీ మినహాయింపు ఇస్తే, అత్యవసర సమయాల్లో కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుందని, ఎక్కువ మంది బీమా తీసుకునేందుకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు




క్యాన్సర్ సహా పలు అత్యవసర మందులపై జీఎస్టీని తగ్గిస్తూ జీఎస్టీ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) స్వాగతించింది. ఇది ప్రశంసించదగ్గ చర్య అని, దీనివల్ల దేశవ్యాప్తంగా లక్షలాది - మిగతా 2 లో

# ప్రధాని మోదీ డిగ్రీ వివరాలు చెప్పనక్కర్లేదు




- సీఐసీ ఆదేశాలను కొట్టివేసిన ఢిల్లీ హైకోర్టు
- ప్రధాని మోదీ డిగ్రీ వివరాల వివాదంపై ఢిల్లీ హైకోర్టు కీలక తీర్పు
- వివరాలు వెల్లడించాలన్న కేంద్ర సమాచార కమిషన్ (సీఐసీ) ఆదేశాల రద్దు
- ఢిల్లీ యూనివర్సిటీ పిటిషన్‌కు అనుకూలంగా తీర్పు వెల్లడించిన న్యాయస్థానం
- విద్యార్థుల రికార్డులు గోప్యంగా ఉంచాల్సిన బాధ్యత యూనివర్సిటీదేనన్న వాదన
- కేవలం ఉత్సుకత కోసం సమాచారం ఇవ్వలేమని కోర్టుకు తెలిపిన డీయూ
- ఆర్టీఐ దరఖాస్తుదారు వాదనలను తోసిపుచ్చిన హైకోర్టు

# పాక్ వైపు నుంచి ఎల్ఓసీ వద్దకు దూసుకొచ్చిన అరడజను డ్రోన్లు



- అప్రమత్తమైన భారత బలగాలు
- జమ్మూ కశ్మీర్ సరిహద్దులో పాక్ డ్రోన్ల సంచారం
- రాజౌరీ జిల్లాలోని పలు సెక్టార్లలో డ్రోన్లను గుర్తించిన భద్రతా బలగాలు
- నిఘా కోసమేనని అనుమానిస్తున్న అధికారులు
- కాసేపు చక్కర్లు కొట్టి తిరిగి పాక్ వైపు పయనం
- నియంత్రణ రేఖ వెంబడి భద్రతను కట్టుదిట్టం చేసిన సైన్యం

జమ్మూ కశ్మీర్ సరిహద్దులో మరోసారి కలకలం రేగింది. పాకిస్థాన్‌కు చెందిన సుమారు అరడజను డ్రోన్లు నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) వద్ద కనిపించడంతో భారత బలగాలు అప్రమత్తం అయ్యాయి. నిఘా కోసమే పాకిస్థాన్ ఈ డ్రోన్లను పంపి ఉంటుందని భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, ఆగస్టు 24, ఆదివారం రాత్రి రాజౌరీ జిల్లాలోని సుందర్‌బనీ, కనుయియాన్, బల్జరోయి సెక్టార్లలో ఈ డ్రోన్ల - మిగతా 2 లో

# సైన్యం చేతిలో పాకిస్థాన్

- పాక్‌లో అప్రకటిత సైనిక పాలనపై సంచలన నివేదిక
- అధికారాన్ని చేజిక్కించుకున్న ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్
- తన పదవీకాలాన్ని తానే పొడిగించుకున్న సైన్యాధిపతి
- ప్రధాని, పార్లమెంట్ కేవలం నామమాత్రమేనని వెల్లడి




# ఐఐటీ, నిట్, నీట్ సాధించిన గురుకుల విద్యార్థులకు చంద్రబాబు అభినందనలు



- గురుకుల విద్యార్థులను అభినందించిన సీఎం చంద్రబాబు
- ఐఐటీ, నిట్, నీట్ లలో విజేతలుగా నిలిచిన 55 మంది విద్యార్థులు
- సచివాలయంలో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన విద్యార్థులు
- ప్రభుత్వ సహకారానికి కృతజ్ఞతలు తెలియజేసిన విద్యార్థులు
- పేదరికం నుంచి వచ్చి ప్రతిభ చూపారంటూ సీఎం ప్రశంస

ఆంధ్రప్రదేశ్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ సత్తా చాటారు. ఈ ఏడాది ఐఐటీ, నిట్, నీట్ సాధించిన 55 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రిని ఈ విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించిన సీఎం, వారి విజయాలను కొనియాడారు. పేదరికాన్ని జయించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవడం ఎంతో స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ 'ఆల్ ది బెస్ట్' చెప్పారు. తమ విజయానికి - మిగతా 2 లో

## వినాయక మండపాల నిర్వాహకులకు శుభవార్త చెప్పిన నారా లోకేశ్




- వినాయక, దసరా మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరా
- మంత్రి నారా లోకేశ్ ప్రకటనతో నిర్వాహకులకు ఊరట
- ఉచిత విద్యుత్ ప్రతిపాదనకు సీఎం చంద్రబాబు ఆమోదం
- ఈ పథకం కోసం రూ. 25 కోట్లు కేటాయించిన కూటమి ప్రభుత్వం
- త్వరలో అధికారికంగా ఉత్తర్వులు జారీ చేయనున్న సర్కార్

# ఇది ఆరంభం మాత్రమే

- మానవ వనరులు, ఐటీ, విద్యాశాఖ మంత్రి లోకేశ్
- మెప్మా, ర్యాపిడో భాగస్వామ్యంతో మహిళలకు స్వయం ఉపాధి
- తొమ్మిది నగరాల్లో 1,003 మంది మహిళలకు లబ్ధి
- మూడు నెలల్లోనే రూ.35 లక్షల ఆదాయం ఆర్జన
- సబ్సిడీతో పాటు ఈఎంఐలలో ర్యాపిడో ప్రత్యేక మినహాయింపు
- విజయవాడలో రోజుకు రూ.700 వరకు సంపాదిస్తున్న మహిళలు
- ర్యాపిడోలో చేరిన మహిళలు కేవలం మూడు నెలల కాలంలో 45 వేల రైడ్లు పూర్తి చేసి సుమారు రూ.35 లక్షల ఆదాయం సంపాదించారు
- రాబోయే ఏడాదిలో మరో 4,800 మందికి పథకం విస్తరణకు ప్రణాళిక



రాష్ట్రంలో మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు సత్ఫలితాలనిస్తున్నాయని, ర్యాపిడో భాగస్వామ్యంతో అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకం ఈ ప్రస్థానంలో ఒక ఆరంభం మాత్రమేనని మానవ వనరులు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ మహిళలకు అన్ని రంగాల్లో ప్రోత్సాహం అందిస్తుందని, వెయ్యి మందికి పైగా మహిళలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలు**

ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, మెప్మా సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లోని మహిళలు స్వయం ఉపాధి మార్గంలో దూసుకెళుతున్నారు.

- మిగతా 2 లో

# సంపాదకీయం

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 16,449 ఉపాధ్యాయుల నియామకాల కోసం 2003 నవంబర్‌లో నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏప్రిల్ 4, 5, 6 తేదీల్లో పరీక్షలు నిర్వహించి, ఫలితాలను 2004 జూన్‌లో విడుదల చేసింది. అదే నెలలో అభ్యర్థుల ఎంపిక జాబితాలను ప్రకటించి, సర్టిఫికెట్లను పరిశీలించి, వెంటనే నియామకాల కోసం షెడ్యూల్ విడుదల చేయాలని నిర్ణయించారు. కానీ ప్రభుత్వం పరిపాలనాపరమైన కారణాలతో కాలయాపన చేసింది. దీంతో ఎంపికయిన డీఎస్సీ%-%-2003 అభ్యర్థులు ఉద్యమ బాట పట్టడంతో ప్రభుత్వం నవంబర్ -2005లో నియామకాలు పూర్తిచేసింది. జనవరి -1, 2004 నుంచి కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు నూతన్ పెన్షన్ విధానాన్ని (ఎన్‌పీఎస్) అమల్లోకి తీసుకొచ్చింది. సెప్టెంబర్ 2004లో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను కేంద్రం అమలుచేసింది. ఈ విధానం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కూడా సెప్టెంబర్ 1, 2004 నుంచి విధుల్లోకి వచ్చిన ఉద్యోగులకు డిఫైన్డ్ పెన్షన్ స్కీం(పాత పెన్షన్) రద్దుచేసి, సీపీఎస్ విధానాన్ని అమలు చేసింది. కానీ 2003లో ఇచ్చిన నోటిఫికేషన్‌లో సీపీఎస్ విధానం అమలు గురించి గానీ, నియామక ప్రక్రియ పూర్తయ్యే నాటికి ఉండే విషయాలు వర్తిస్తాయని గాని ఎక్కడా పేర్కొనలేదు. డీఎస్సీ%-%2003 ద్వారా నియామకమైన వారికి జీపీఎఫ్ స్థానంలో సీపీఎస్ ఖాతా ప్రారంభించింది. దీంతో ఆందోళనకు గురైన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుల ఫోరం తరపున ప్రభుత్వ పెద్దలను అనేకసార్లు కలిసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని విజ్ఞప్తులు చేసినా, ప్రభుత్వం పట్టించుకోలేదు. ఉపాధ్యాయులే కాక, డిసెంబర్ 1999లో ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారా గ్రూప్%-%2 పోస్టులకుబీ డిసెంబర్ 2003లో ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారా పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికైన వారికి కొన్ని అనివార్య కారణాల వల్ల సెప్టెంబర్, 2004 తర్వాత నియామకాలు జరిగాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారం 1) డీఎస్సీ-%-%2003 ఉపాధ్యాయులు 7,361 మంది, పోలీస్ కానిస్టేబుల్స్ 1,821, గ్రూప్%-%2 సర్వీస్ ఉద్యోగులు 1,800... మొత్తంగా 10,982 మంది ఉద్యోగ, ఉపాధ్యాయులున్నారు. ఈ నేపథ్యంలో వచ్చిన కేంద్ర ప్రభుత్వ మెమో 57 ఉద్యోగ, ఉపాధ్యాయులకు వజ్రాయుధం అయింది.జనవరి 1, 2004కు ముందు నోటిఫై చేసిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు నూతన పెన్షన్ విధానంలోకి అనివార్యంగా వచ్చిన సందర్భంలో వారు కోర్టులను ఆశ్రయించారు. వివిధ రాష్ట్రాల హైకోర్టులు, కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ కోర్టు తీర్పులను సూచిస్తూ, వివిధ ప్రాతినిధ్యాలు, నిర్ణయాల దృష్ట్యా డిసెంబర్ 22, 2003కి ముందు ఎంపికై జనవరి 1, -2004 తరువాత నియమితులైన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సెంట్రల్ మెమో 57 ప్రకారం వన్ టైం ఓపీఎస్ (పాత పెన్షన్) ఆప్షన్‌ను కేంద్ర ప్రభుత్వం కల్పించింది. ఇప్పటివరకు భారతదేశంలో మెమో 57 ప్రకారం భారతీయ రైల్వే, తపాలా, సెంట్రల్ బెటాలియన్ ఫోర్స్ తదితర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకుబీ సుమారు 16 రాష్ట్రాల్లోని ఉద్యోగులకు పాత పెన్షన్‌ను పునరుద్ధరించారు. కానీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం పాత పెన్షన్ అమలుకై నిర్ణయం తీసుకోలేదు. అయితే రాష్ట్ర ప్రభుత్వంలోని ముగ్గురు ఐఏఎస్ అధికారులకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం -2023లో గత రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ పునరుద్ధరించిన సంగతి తెలిసిందే. అత్యున్నత హోదాలో ఉన్న అధికారులకు ఒక న్యాయం, దిగువ స్థాయిలో ఉన్న ఉద్యోగ%-%ఉపాధ్యాయులకు ఒక న్యాయం సరైన విధానం కాదు. రాష్ట్రంలో గత ప్రభుత్వం 2022లో ఉద్యోగ సమస్యలపై నియమించిన మంత్రివర్గ ఉపసంఘం కేంద్ర ప్రభుత్వ మెమో 57 అనుసరించి డీఎస్సీ%-%2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడానికి అంగీకరించింది. అలాగే 2024 ఫిబ్రవరిలో ఉద్యోగ సంఘాలతో నిర్వహించిన సివిల్ సర్వీస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో కూడా అర్హత గల ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడానికి లిఖితపూర్వక హామీ ఇచ్చింది.ప్రభుత్వ ఉద్యోగ నియామక ప్రక్రియ, నిబంధనలకు సంబంధించి సీజేఐ జస్టిస్ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం నవంబర్ 7, 2023న కీలక తీర్పు వెల్లడించింది. రిక్రూట్‌మెంట్ మధ్యలో రూల్స్ మార్చకూడదని, ఉద్యోగ నియామక ప్రక్రియ నిబంధనలు ఏకపక్షంగా ఉండకూడదని కోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగంలో పేర్కొన్న ఆర్టికల్ 14కు అనుగుణంగా ఉండాలని, వివక్షకు తావు ఉండరాదని పేర్కొంది. కేంద్ర ప్రభుత్వ మెమో 57 ఆధారంగా సెప్టెంబర్ 1, 2004కు ముందు రిక్రూట్ అయిన ఉద్యోగుల వివరాలను 2020 నుంచి ఇప్పటివరకు దాదాపు 20సార్లు రాష్ట్ర ప్రభుత్వం సేకరించింది. గత ప్రభుత్వం ఉద్యోగులకు హామీ ఇచ్చి కూడా మొండి చేయి చూపించింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏడాది దాటినా ఈ సమస్య పట్ల సాచివేత ధోరణితోనే ఉంది. మాకు సంబంధించిన ఫైల్ ఆర్థికశాఖ వద్ద సంవత్సర కాలంగా పెండింగ్‌లో ఉంది. మెమో 57 ప్రకారం పాత పెన్షన్ పునరుద్ధరణకు కేంద్రం, రాష్ట్రాలకు ప్రత్యేక మార్గదర్శకాలు ఇవ్వనవసరం లేదు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తక్షణం స్పందించి రాష్ట్రంలో ఉన్న 11,000 మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

# ఇది ఆరంభం మాత్రమే



**మొదటిపేజీ తరువాయి** – 'ఒక కుటుంబం – ఒక వ్యాపారవేత్త' అనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన స్ఫూర్తితో ఈ ఏడాది మార్చి 8న ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఇందులో భాగంగా మెప్మా, డ్వాక్రా సంఘాల ద్వారా అర్హులైన మహిళలకు బ్యాంకుల నుంచి రుణ సౌకర్యం కల్పించి ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఆటోలను అందించారు. తొలి దశలో భాగంగా విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, గుంటూరు సహా తొమ్మిది నగరాల్లో 1,003 కుటుంబాలకు వాహనాలు అందజేశారు. ఈ పథకంలో భాగంగా ర్యాపిడో సైతం తన వంతు సహకారం అందించింది. కొత్తగా చేరిన మహిళా డ్రైవర్లకు మూడు నుంచి నాలుగు నెలల వరకు ప్లాట్‌ఫామ్ ఫీజులో మినహాయింపు ఇవ్వడంతో పాటు, తొలి ఏడాది పాటు వారి ఈఎంఐలో నెలకు రూ.1,000 అందిస్తోంది. ప్రభుత్వం కూడా స్కూటర్‌కు రూ.12,300, ఆటోకు రూ.36,000 వరకు సబ్సిడీ ఇస్తుండటంతో మహిళలపై ఆర్థిక భారం తగ్గింది.

**మూడు నెలల్లోనే అద్భుత ఫలితాలు**

ఈ పథకం ద్వారా ర్యాపిడోలో చేరిన మహిళలు కేవలం మూడు నెలల కాలంలో (మే, జూన్, జూలై) 45 వేల రైడ్లు పూర్తి చేసి సుమారు రూ.35 లక్షల ఆదాయం సంపాదించారు. విజయవాడకు చెందిన గ్లోరీ మంజు, మాధవి, భవాని వంటి ఎందరో మహిళలు ఈ పథకంతో నెలకు రూ.10,000 నుంచి రూ.16,000 వరకు సంపాదిస్తూ తమ కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు. ఇంటి పనులు ముగించుకుని మిగిలిన సమయంలో పనిచేస్తూ ఆర్థిక స్వాతంత్ర్యం పొందడం ఎంతో ఆనందాన్నిస్తోందని వారు చెబుతున్నారు. ఈ విజయాలను స్ఫూర్తిగా తీసుకుని, వచ్చే ఏడాదిలో మరో 4,800 మంది మహిళలకు ఈ పథకాన్ని విస్తరించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

# 'ఆక్స్‌ఫర్డ్' స్థాయిలో ఓయూ అభివృద్ధి

**మొదటిపేజీ తరువాయి** – ఉస్మానియా వర్సిటీ అనే పదం తెలంగాణకు ప్రత్యామ్నాయ పదమని పేర్కొన్నారు. ఉస్మానియా వర్సిటీ, తెలంగాణ అవిభక్త కవలలు లాంటివన్న సీఎం, మాజీ ప్రధాని పీవీ నరసింహరావు, చెన్నారెడ్డి, జైపాల్‌రెడ్డి ఉస్మానియా వర్సిటీ నుంచి వచ్చిన వారేనని గుర్తు చేశారు. తెలంగాణలో ఏదైనా సమస్య వచ్చినా, ఉద్యమానికి పురిటిగడ్డ ఉస్మానియా వర్సిటీయేనని అన్నారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉస్మానియా వర్సిటీని బతకనివ్వరని, ఓయూలో లేఅవుట్లు చేసి ప్లాట్లు వేస్తారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. చదువు కోవడానికి ఏమి కావాలో చెబితే అన్నీ ఇస్తానని, ఓయూకు నిధులు కావాలంటే వేరే వాటికి నిలిపైనా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

**ఓయూది గొప్ప చరిత్ర :** చదువుతో పాటు పోరాటాన్ని నేర్పింది ఉస్మానియా వర్సిటీయేనని, యాదయ్య తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులయ్యారని గుర్తు చేశారు. ఉస్మానియా వర్సిటీకి ఐపీఎస్, ఐఏఎస్ లాంటి గొప్ప గొప్ప వ్యక్తులను అందించిన గొప్ప చరిత్ర ఉందన్నారు. వందేళ్లలో ఓయూకు వీసీగా దళితుడిని నియమించింది కాంగ్రెస్? ప్రభుత్వమేనన్న సీఎం, గత పాలకులు కుట్రపూరితంగా ఓయూను నిర్వీర్యం చేయాలని చూశారని మండిపడ్డారు."విద్యా ప్రమాణాలు పెంచుకోవాలంటే నేను చేయగల్గింది ఏంటో చెప్పండి. పేదరికం మాకు కొత్తదనం కాదు, చుట్టం కాదు. పేదరికం మా జీవన విధానంలో ఒక భాగం. విద్యార్థులు మీకు ఇబ్బంది కలిగించిన వారికి మీ నిరసన తెలపండి. మీ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వాళ్లను అడ్డుకుంటే అభివృద్ధి ఎలా జరుగుతుందో ఆలోచించుకోవాలి. ప్రపంచంలో పోటీపడేట ట్లుగా ఒక ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ స్థాయిలో ఓయూను అభివృద్ధి చేసుకుందాం. మీకోసం రూ.1,000 కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వానికి ఏ అభ్యంతరం లేదు".ఉస్మానియా వర్సిటీలో చదువుకున్న వారికి చాలా అవకాశాలు వచ్చాయన్న రేవంత్ రెడ్డి, యువ నాయకత్వం దేశానికి అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. దేశానికి అతిపెద్ద సంపద యువతేనని, ఉస్మానియా వర్సిటీ చదువులకే కాకుండా పరిశోధనలకు వేదిక కావాలని ఆకాంక్షించారు. పాఠశాలలు, కళాశాలలను గంజాయి పట్టి పీడిస్తోందని, సమాజంలో మత్తు పదార్థాల ప్రవాహం విస్తరించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**చదువు ఒక్కటే మార్గం :** గతంలో కళకళలాడిన ఓయూ ప్రస్తుతం కళా విహీనంగా మారిందని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. ప్రభుత్వం వద్ద పంచడానికి భూములు లేవన్న ఆయన, విద్యార్థులకు తాను ఇచ్చేది నాణ్యమైన విద్య మాత్రమేనని, తలరాతలు మారాలంటే చదువు ఒక్కటే మార్గమని తెలిపారు. చదువు ఒక్కటే అన్నింటికి పరిష్కారం అని విద్యార్థులకు సూచించారు. తాను సీఎం అయ్యాక సామాజిక బాధ్యతగా వర్సిటీలకు వీసీలను నియమించినట్లు తెలిపారు.విద్యార్థుల కోసం పని చేయనివారిని వ్యతిరేకించండని, విద్యార్థుల సమస్యలు చూసి పరిష్కరించాలని చూసే వారిని వ్యతిరేకించాలో వద్దో ఆలోచించుకోవాలని సీఎం రేవంత్ ప్రశ్నించారు. తాను మళ్లీ ఓయూకు వచ్చే రోజు పోలీసులు ఎవరినీ అరెస్టు చేయవద్దని, మళ్లీ ఓయూకు వచ్చి ఆర్ట్స్ కాలేజీ వద్దనే సభ పెడతామని ఆయన చెప్పారు. ఆర్ట్స్ కాలేజీ వద్దకు వచ్చిన రోజు ఒక్క పోలీసును కూడా పెట్టవద్దన్నారు.

**డిసెంబర్‌లో ఆర్ట్స్ కాలేజీ ముందు సభ :** ఒకవేళ విద్యార్థులు తనను అడ్డుకుని ప్రశ్నిస్తే చిత్తశుద్ధితో సమాధానం చెబుతానన్న సీఎం రేవంత్, డిసెంబర్‌లో ఆర్ట్స్ కళాశాల వద్ద సభ పెడితే తాను వస్తానని అన్నారు. డిసెంబర్‌లో సభ పెట్టి మీకు కావాల్సిన అన్ని పనులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. 60 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చి, నియామక పత్రాలు అందించినట్లు తెలిపారు.విద్యార్థులకు అనుమానాలు ఉంటే నివృత్తి చేస్తానన్న సీఎం రేవంత్, అధికారం పోయిన వారికి బాధ ఉంటుందని అన్నారు. మీరు అందరూ ఆశీర్వదిస్తేనే సీఎం పదవి చేపట్టానని, సమస్యలు ఉంటే చెప్తే అన్నీ పరిష్కరిస్తానని చెప్పారు. కోదండరాంను ఎమ్మెల్సీగా ఉంటే సుప్రీంకోర్టుకు వెళ్లి రద్దు చేయించారని ఆక్షేపించారు. మళ్లీ 15 రోజుల్లో కోదండరాం ఎమ్మెల్సీ అవుతారని ప్రకటించారు. అబద్ధాల సంఘానికి అధ్యక్షులుగా తండ్రీకుమారులు ఉంటారని పరోక్షంగా విమర్శలు చేశారు.సాంకేతిక నైపుణ్యంతో ఏఐని తెచ్చామన్న సీఎం రేవంత్‌రెడ్డి, హెచ్‌సీయూలో ఏఐ ద్వారా ఏనుగులు, సింహాలను పెట్టారని దుయ్యబట్టారు. ఏనుగులు, సింహాలను ప్రభుత్వం చంపుతున్నట్లు ప్రచారం చేశారని మండిపడ్డారు. తెలంగాణలో ఏనుగులు, సింహాలు లేవని, మానవ రూపంలో మృగాలు ఉన్నాయని, అవి ఫాంహౌస్‌లో ఉన్నాయని ఎద్దేవా చేశారు.

# క్యాన్సర్ మందులపై జీఎస్టీ తగ్గింపు.. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించిన ఐఎంఏ




**మొదటిపేజీ తరువాయి** – మంది రోగులకు వైద్యం మరింత అందుబాటు ధరల్లోకి వస్తుందని ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు, తీవ్రమైన అనారోగ్య సమస్యలతో పోరాడుతున్న వారికి అండగా నిలవాలన్న ప్రభుత్వ నిబద్ధతకు ఈ నిర్ణయం అద్దం పడుతోందని ఐఎంఏ తెలిపింది.పన్నుల సంస్కరణల్లో భాగంగా ప్రభుత్వం పలు రకాల అత్యవసర, ప్రాణరక్షక మందులపై జీఎస్టీని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా క్యాన్సర్ చికిత్సలో వాడే మందులతో పాటు ఇతర కీలక ఔషధాలపై పన్నును 12 శాతం నుంచి 5 శాతానికి, కొన్నింటిపై పూర్తిగా సున్నా శాతానికి తీసుకురావాలని ప్రతిపాదిస్తున్నారు. ఇప్పటికే అధిక ఖర్చుతో రోగులు, వారి కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతున్న చికిత్సలను మరింత అందుబాటులోకి తేవడమే ఈ చర్యల ముఖ్య ఉద్దేశం. అరుదైన వ్యాధుల చికిత్సకు వినియోగించే మందులకు కూడా జీఎస్టీ నుంచి మినహాయింపు ఇచ్చే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది.ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రశంసిస్తూనే, రోగులపై భారాన్ని మరింత తగ్గించేందుకు మరిన్ని చర్యలు తీసుకోవాలని ఐఎంఏ కోరింది. ముఖ్యంగా కీమోథెరపీ, ఇమ్యునోథెరపీ, డయాబెటిస్‌కు వాడే ఇన్సులిన్, బీపీ, గుండె జబ్బుల మందులు, కిడ్నీ వ్యాధులు, ఆస్తమా వంటి దీర్ఘకాలిక సమస్యలకు వాడే ఔషధాలపై జీఎస్టీని పూర్తిగా మినహాయించాలని విజ్ఞప్తి చేసింది.వీటితో పాటు వైద్య పరికరాలపై జీఎస్టీని తగ్గిస్తే ఆసుపత్రులు, క్లినిక్‌ల నిర్వహణ ఖర్చులు తగ్గుతాయని, తద్వారా చికిత్స వ్యయం కూడా తగ్గుతుందని ఐఎంఏ అభిప్రాయపడింది. ఆసుపత్రిలో చేరడం మరింత చౌకగా మారేందుకు హాస్పిటల్ బెడ్లపై జీఎస్టీని పూర్తిగా తొలగించాలని గట్టిగా సిఫార్సు చేసింది. అలాగే, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీ మినహాయింపు ఇస్తే, అత్యవసర సమయాల్లో కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుందని, ఎక్కువ మంది బీమా తీసుకునేందుకు ప్రోత్సాహం లభిస్తుందని వివరించింది.

# పాక్ వైపు నుంచి ఎల్‌ఓసీ వద్దకు దూసుకొచ్చిన అరడజను డ్రోన్లు

**మొదటిపేజీ తరువాయి** – కదలికలను గుర్తించారు. పాకిస్థాన్ నుంచి వచ్చిన ఈ డ్రోన్లు ఎల్‌ఓసీ వద్ద కొద్దిసేపు గాల్లో చక్కర్లు కొట్టి తిరిగి పాక్ వైపు వెళ్లిపోయినట్లు భద్రతా సిబ్బంది తెలిపారు.ఈ డ్రోన్లను నిఘా లేదా కీలక సమాచార సేకరణ కోసం పంపి ఉంటారని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. అయితే, వీటి ద్వారా ఆయుధాలు గానీ, ఇతర పేలుడు పదార్థాలు గానీ జారవిడిచినట్లు ఎలాంటి ఆధారాలు లభించలేదని అధికారులు స్పష్టం చేశారు. ఈ ఘటనతో అప్రమత్తమైన భారత సైన్యం, సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) వెంటనే రంగంలోకి దిగాయి. సరిహద్దు వెంబడి గస్తీని, నిఘాను మరింత కట్టుదిట్టం చేశాయి.గతంలోనూ పాకిస్థాన్ వైపు నుంచి ఇలాంటి డ్రోన్ల చొరబాట్లు జరిగిన సందర్భాలున్నాయి. సరిహద్దుల్లో ఉగ్రవాదుల కదలికలు, భారత సైనిక స్థావరాల సమాచారం తెలుసుకునేందుకే పాక్ ఈ చర్యలకు పాల్పడుతోందని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ తాజా ఘటనతో ఇరు దేశాల మధ్య సరిహద్దుల్లో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# ప్రధాని మోదీ డిగ్రీ వివరాలు చెప్పనక్కర్లేదు

**మొదటిపేజీ తరువాయి** – ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్యార్హతలకు సంబంధించిన వివాదంపై ఢిల్లీ హైకోర్టు సోమవారం కీలక తీర్పును వెలువరించింది. ఆయన బ్యాచిలర్ డిగ్రీ (బీఏ) వివరాలను వెల్లడించాలంటూ ఢిల్లీ యూనివర్సిటీని (డీయూ) ఆదేశిస్తూ కేంద్ర సమాచార కమిషన్ (సీఐసీ) జారీ చేసిన ఉత్తర్వులను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. జస్టిస్ సచిన్ దత్తా ఈ మేరకు తీర్పును ప్రకటించారు.సీఐసీ ఆదేశాలను సవాలు చేస్తూ ఢిల్లీ యూనివర్సిటీ గతంలో హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ పూర్తిచేసిన న్యాయస్థానం, తాజాగా యూనివర్సిటీ వాదనలతో ఏకీభవించింది. 1978లో బీఏ ఉత్తీర్ణులైన విద్యార్థుల రికార్డులను పరిశీలించేందుకు అనుమతించాలంటూ నీరజ్ అనే వ్యక్తి చేసిన ఆర్టీఐ దరఖాస్తు మేరకు సీఐసీ 2016లో ఈ ఆదేశాలు ఇచ్చింది. అయితే, ఈ ఉత్తర్వులపై హైకోర్టు 2017లోనే స్టే విధించింది.విచారణ సందర్భంగా ఢిల్లీ యూనివర్సిటీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. విద్యార్థుల రికార్డులను విశ్వాసంతో భద్రపరిచే బాధ్యత తమపై ఉందని, వాటిని గోప్యంగా ఉంచాల్సి ఉంటుందని కోర్టుకు తెలిపారు. కేవలం తెలుసుకోవాలన్న ఉత్సుకత కోసం, విస్తృత ప్రజా ప్రయోజనం లేనప్పుడు ఆర్టీఐ చట్టం కింద ఆ సమాచారాన్ని బహిర్గతం చేయలేమని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ 1978లో బీఏ డిగ్రీ పొందినట్లు తమ వద్ద రికార్డులు ఉన్నాయని, వాటిని కోర్టుకు చూపడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని కూడా పేర్కొన్నారు.మరోవైపు, ఆర్టీఐ దరఖాస్తుదారు తరఫు న్యాయవాది... ప్రధాని విద్యా వివరాలు తెలుసుకోవడంలో విస్తృత ప్రజా ప్రయోజనం ఉందని వాదించారు. అయితే, ఈ వాదనను తోసిపుచ్చిన హైకోర్టు, ఢిల్లీ యూనివర్సిటీ వాదనకే మొగ్గుచూపి సీఐసీ ఆదేశాలను రద్దు చేసింది. తాజా తీర్పుతో ఈ వివాదానికి తెరపడినట్లయింది.ం

# సైన్యం చేతిలో పాకిస్థాన్



**మొదటిపేజీ తరువాయి** – గతంలో సైనిక పాలకులు రక్తపాతం ద్వారా అధికారాన్ని చేజిక్కించుకోగా, ప్రస్తుత ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఎలాంటి ఆర్భాటం లేకుండానే దానిని సొంతం చేసుకున్నారని ఒక నివేదిక సంచలన విషయాలు వెల్లడించింది. ఆయన ప్రజాస్వామ్య ముసుగులో ఆధునిక నియంతృత్వాన్ని పరిపూర్ణం చేశారని పేర్కొంది. పౌర ప్రభుత్వాన్ని కీలుబొమ్మగా మార్చి, దేశంలో అప్రకటిత సైనిక పాలన సాగిస్తున్నారని జియోపొలిటికల్ విశ్లేషకుడు మాటియో బియాంచి 'యూరోపియన్ టైమ్స్'లో రాసిన కథనంలో విశ్లేషించారు.మాటియో బియాంచి కథనం ప్రకారం, 2022 నవంబర్‌లో బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అసిమ్ మునీర్ వ్యూహాత్మకంగా పాకిస్థాన్‌లోని ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పీటీఐ పార్టీని అధికారంలోకి రాకుండా అడ్డుకునే లక్ష్యంతో 2024 సాధారణ ఎన్నికలను పాక్ చరిత్రలోనే అత్యంత అనుమానాస్పదంగా నిర్వహించారు. సైన్యం చెప్పినట్లు నడుచుకునే విధేయులైన రాజకీయ నాయకులను అధికారంలో కూర్చోబెట్టారు. దీంతో, దేశ పార్లమెంట్ సైనిక నిర్ణయాలకు ఆమోదముద్ర వేసే ఒక కమిటీగా మారిపోయిందని ఆయన పేర్కొన్నారు.అధికార పీఠంపై షరీఫ్‌లు, భుట్టో-జర్దారీ కుటుంబాలు ఉన్నప్పటికీ, వారు కేవలం సైనిక పాలనకు పౌర ముసుగు వేయడానికే పరిమితమయ్యారని బియాంచి విశ్లేషించారు. నిజమైన అధికారం మొత్తం మునీర్ చేతుల్లోనే ఉందని, దేశంలో కీలక నిర్ణయాలన్నీ సైనిక ప్రధాన కార్యాలయంలోనే తీసుకుంటారని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవహారాలను సైతం పౌర ప్రభుత్వ పర్యవేక్షణ లేకుండా, నేరుగా సైన్యం నియంత్రణలో ఉండే 'స్పెషల్ ఇన్వెస్ట్‌మెంట్ ఫెసిలిటేషన్ కౌన్సిల్' (ఎస్ఐఎఫ్‌సీ) ద్వారా నడిపిస్తున్నారని వివరించారు.మునీర్ తన అధికారాన్ని సుస్థిరం చేసుకునేందుకు అనేక చర్యలు తీసుకున్నారని ఆ నివేదిక తెలిపింది. 2025 మే నెలలో ఆయనకు 'ఫీల్డ్ మార్షల్' హోదా కల్పించారు. పాక్ సైన్యంలో పనిచేస్తున్న ఏ చీఫ్‌కు ఇప్పటివరకు ఈ హోదా దక్కలేదు. అంతేకాకుండా, దేశ రెండో అత్యున్నత సైనిక పురస్కారం 'హిలాల్-ఎ-జురత్'ను కూడా ఆయనే స్వీకరించారు. ఆర్మీ చీఫ్‌కు పైఅధికారి ఎవరూ ఉండనందున, ఇది తనకు తాను ఇచ్చుకున్న బహుమతి లాంటిదని బియాంచి అభిప్రాయపడ్డారు.ఇక 2024 నవంబర్‌లో, తన మూడేళ్ల పదవీకాలాన్ని ఐదేళ్లకు పొడిగిస్తూ పార్లమెంట్‌లో ఒక బిల్లును ఎలాంటి చర్చ లేకుండానే ఆమోదింపజేశారు. ప్రజాస్వామ్య ముసుగును కాపాడుతూనే, ఎన్నికలు, పార్లమెంట్, న్యాయవ్యవస్థ వంటి వ్యవస్థలను లోపల డొల్లగా మార్చారని ఆ నివేదిక పేర్కొంది. ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఒక దేశాధినేతగా కాకుండా, మునీర్ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని మాటియో బియాంచి తన కథనంలో ముగించారు.

# బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు ఆలూరి విజయభారతి

**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణ రాజకీయాల్లో ఒక ఆసక్తికరమైన పరిణామం చోటు చేసుకుంది. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు ఆలూరు విజయభారతి పాతగూటికి చేరారు. ఆమె బీఆర్ఎస్ పార్టీలోకి తిరిగొచ్చారు. సుమారు రెండేళ్ల క్రితం బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరడం తాను చేసిన పొరపాటని ఆమె అంగీకరించడం గమనార్హం.గతంలో బీఆర్ఎస్ పార్టీలో చురుగ్గా పనిచేసిన ఆలూరు విజయభారతి, రెండేళ్ల క్రితం ఆ పార్టీని వీడి కమలం గూటికి చేరారు. బీజేపీలో ఆమెకు రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలిగా బాధ్యతలు అప్పగించారు. అయితే, తాజాగా ఆమె తన రాజకీయ నిర్ణయాన్ని పునఃసమీక్షించుకున్నారు. బీజేపీకి రాజీనామా చేసి, తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నారు.ఈ సందర్భంగా, రెండేళ్ల క్రితం బీఆర్ఎస్‌ను వీడి వెళ్లాలన్న తన నిర్ణయం సరైనది కాదని ఆమె పేర్కొన్నారు. ఆనాడు తాను తీసుకున్న నిర్ణయం పట్ల పశ్చాత్తాపం వ్యక్తం చేస్తూ, ఆమె క్షమాపణలు కోరారు. "ఈ సభాముఖంగా మీ అందరి ముందు ఒకటి చెబుతున్నాను. రామన్నా ఐయామ్ వెరీ సారీ. రెండేళ్ల క్రితం నేను ఒక తప్పుడు నిర్ణయం తీసుకున్నాను. మీరు ఎప్పుడైతే వెల్‌కం బ్యాక్ హోం అన్నారో.. ఎక్కడో పరాయి దేశం నుంచి నా ఇంటికి వచ్చినంత సంతోషంగా ఉంది" అని ఆమె అన్నారు. ఇకపై తన రాజకీయ ప్రస్థానం బీఆర్ఎస్ పార్టీతోనే కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు.

# ఐఐటీ, నిట్, నీట్ సాధించిన గురుకుల విద్యార్థులకు చంద్రబాబు అభినందనలు

**మొదటిపేజీ తరువాయి** –రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, గురుకులాల్లో లభించిన నాణ్యమైన విద్య ఎంతగానో దోహదపడ్డాయని విద్యార్థులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకుంటామని వారు పేర్కొన్నారు.

# వినాయక మండపాల నిర్వాహకులకు శుభవార్త చెప్పిన నారా లోకేశ్



**మొదటిపేజీ తరువాయి** – ఆంధ్రప్రదేశ్‌లో వినాయక చవితి, దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించే మండపాల నిర్వాహకులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ పండుగల సందర్భంగా ఏర్పాటు చేసే మండపాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ సోమవారం వెల్లడించారు.వినాయక ఉత్సవ సమితుల నుంచి తన దృష్టికి వచ్చిన వినతి మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో చర్చలు జరిపినట్లు లోకేశ్ తెలిపారు. ఈ చర్చల ఫలితంగా వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు ప్రభుత్వం సంపూర్ణంగా అంగీకరించిందని ఆయన వివరించారు.ఈ ప్రయోజనాన్ని కేవలం వినాయక చవితికే పరిమితం చేయకుండా, రాబోయే దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఏర్పాటు చేసే దుర్గా పందిళ్లకు కూడా వర్తింపజేయనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఈ రెండు ప్రధాన పండుగల కోసం ఉచిత విద్యుత్ అందించేందుకు కూటమి ప్రభుత్వం రూ. 25 కోట్లు వెచ్చించనుందని ఆయన వెల్లడించారు.ఈ నిర్ణయానికి సంబంధించి ప్రభుత్వం త్వరలోనే అధికారిక ఉత్తర్వులు జారీ చేయనుందని లోకేశ్ పేర్కొన్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది ఉత్సవ కమిటీలకు ఆర్థికంగా పెద్ద ఊరట లభించనుంది.

# దమ్ముంటే దొంగ ఓట్ల లెక్క తేల్చండి



**మొదటిపేజీ తరువాయి** – తేల్చాలని సవాల్ విసిరారు.ఈ సందర్భంగా డీకే అరుణ మీడియాతో మాట్లాడుతూ... "దొంగ ఓట్ల గురించి కాంగ్రెస్ పార్టీ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. అలాంటి ఓట్లతో గెలిచే అలవాటు కాంగ్రెస్‌కే ఉంది. ఓటమి ఎదురైనప్పుడు మాత్రమే వారికి ఫేక్ ఓట్లు గుర్తుకొస్తాయి" అని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ చెరో 8 స్థానాలు గెలుచుకున్నాయని, అలాంటప్పుడు దొంగ ఓట్లతో బీజేపీ మాత్రమే ఎలా గెలుస్తుందని ఆమె ప్రశ్నించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్‌ల మధ్య నలిగిపోతున్న మహేశ్ కుమార్ గౌడ్, తీవ్ర నిరాశతో ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని డీకే అరుణ విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం వారిని మోసం చేస్తోందని ఆరోపిం చారు. బలహీనవర్గాలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే రేవంత్ రెడ్డిని పదవి నుంచి తప్పించి బీసీ నేత అయిన మహేశ్ కుమార్ గౌడ్‌ను ముఖ్యమంత్రిని చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అధికారం తలకెక్కి కాంగ్రెస్ నేతలు మతిభ్రమించి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
మంగళవారం 26 - 08 - 2025

## బేగంపేట్ కంట్రీ క్లబ్ సిఎండి రాజీవ్ రెడ్డి తో గ్రేటర్ ఎక్సలెన్స్ అవార్డ్స్ పై చర్చ



**సికింద్రాబాద్ తెలంగాణ సేన :** బేగంపేట్ కంట్రీ క్లబ్ సిఎండి రాజీవ్ రెడ్డి ఆఫీసులో ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ ఆఫ్ కౌన్సిల్ ఇండియా తెలంగాణ మీడియా చైర్మన్ కిరణ్ బెజవాడి, తెలంగాణ మీడియా డైరెక్టర్ మున్నూరు చందు అక్టోబర్ 19న జరగబోయే గ్రేటర్ ఎక్సలెన్స్ అవార్డ్స్ కార్యక్రమంపై చర్చించారు. ఈ సందర్భంగా లైఫ్ స్టైల్ కోఆర్డినేటర్ అనుప్రసాద్, ప్రతిభ, దివ్య పాల్గొన్నారు.

## తెలంగాణ మూవీ టీవీ & డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ 12వ వార్షికోత్సవ పుష్కర మహోత్సవం ఘనంగా



**సికింద్రాబాద్ తెలంగాణ సేన :** తెలంగాణ మూవీ టీవీ %ఊ% డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో 12వ వార్షికోత్సవ పుష్కర మహోత్సవ కార్యక్రమం రవీంద్రభారతి వేదికగా అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి వెలిగించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంలో రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. తెలుగు సినిమా హీరో శివాజీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ – "ఖుషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాలను సాధించగలరు" అని నటీనటులకు స్ఫూర్తిదాయక సందేశం ఇచ్చారు. అదేవిధంగా అదేవిధంగా డిప్యూటీ స్పీకర్ మాట్లాడుతూ – "దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కళాకారుల పాత్ర అత్యంత కీలకం. మన సంస్కృతి, నాగరికత, భవిష్యత్తు తారలను తీర్చిదిద్దడంలో కళాకారులు ప్రధాన భూమిక పోషించాలి" అని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ మూవీ టీవీ %ఊ% డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ అధ్యక్షుడు రాజశేఖర్ (శుభోదయం సుధాకర్), గౌరవ అధ్యక్షులు పృధ్వి రాజ్, ఆల్ కమిటీ చైర్మన్ నందూరి రామ్, జనరల్ సెక్రటరీ బొయిడీ నూకరాజు, ట్రెజరర్ ఎస్సార్ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్స్ పద్మా రేఖ, శ్రీనివాస్ రాథోడ్, ఆర్గనైజ్ సెక్రటరీ కెపి రెడ్డి, జాయింట్ సెక్రటరీస్ స్. రామ్మోహన్, రజిని శ్రీకళ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆశ, కమిటీ ఈసీ సభ్యులు, పీవీ ఫెడరేషన్ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన యజమాన్యాలకు, ప్రోత్సహించిన వారికి కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేయాలి.

**తానూర్:ఆగష్టు 25:తెలంగాణ సేన న్యూస్ :** ఐదునెలలుగా రేషన్ డీలర్లకు ఇవ్వాల్సిన కమిషన్ను వెంటనే విడుదల చేయాలని, కేంద్ర,రాష్ట్ర,ప్రభుత్వాలు రేషన్ డీలర్లకు ఇచ్చే కమిషన్ వేరుగా కాకుండా పాత పద్ధతిలో ఒకేసారి విడుదల చేసి డీలర్ ఖాతాలో జమ అయ్యే విధంగా చుడాలని,మండల రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం పిలుపుమేరకు సోమవారం తానూర్ మండల రేషన్ డీలర్ అధ్యక్షుడు కుల్కర్ని శంకర్,ఉప అధ్యక్షుడు సాహెబ్ రావ్,పోతన్న, వినాయక,దర్మేందర్ పటేల్,సాయినాథ్,మహేష్,మండల రేషన్ డీలర్లు తాసిల్దార్ కార్యాలయ అవరణంలో నిరసన తెలుపుతూ.. మండల డిప్యూటీ తాసిల్దార్, గంగయ్య, సీనియర్ అసిస్టెంట్ వేణుగోపాల్,కు వినతి పత్రాన్ని అందజేశారు.

## ప్రజా ఆరోగ్యానికి ఎమ్మెల్యే కృషి



**ముధోల్: 25ఆగస్టు(తెలంగాణ సేన న్యూస్)** ప్రజా ఆరోగ్యానికి ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ఎంతో కృషి చేస్తున్నారని బాసర, ముధోల్ మండల బీజేపీ నాయకులు అన్నారు.సోమవారం బైంసా పట్టణంలో ని ఎమ్మెల్యే నివాసంలో బాసర, ముధోల్ మండలాల లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే రామారావు పటేల్ పేద ప్రజల సంక్షేమానికి నిరంతరంగా పాటుపడుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తాటివార్ రమేష్, సాయిలు, సాయినాథ్, బిద్దర్ రమేష్,బి. సాయి తో తదితరులు ఉన్నారు

## పేదల సంక్షేమానికి నిరంతరంగా కృషి చేస్తా

### – ఎమ్మెల్యే రామారావు పటేల్



**ముధోల్:25జూలై(తెలంగాణ సేన న్యూస్)** :పేదల సంక్షేమానికి నిరంతరం గా కృషి చేస్తానని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నా రు.సోమవారం బైంసా పట్టణం లోని ఎమ్మెల్యే నివాసంలో సీఎం సాయి నిధి చెక్కులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఎ మ్మెల్యే మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సీఎం సహాయానిధి కి దర ఖాస్తులు చేసుకున్న సకాలం లో చెక్కులను పంపిణీ చేసేందుకు అన్ని చర్యలు తీసు కుం టున్నట్లు తెలిపారు. ఇప్ప టి వరకు నియోజకవర్గంలో అన్ని మండలాల్లో చెక్కుల ను పెండింగ్ లో లేకుండా ఎప్పటిక ప్పుడు లబ్దిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నా రు. ప్రజా సంక్షేమ తన ధ్యేయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముధోల్ మండల బిజెపి మండల అధ్యక్షులు కోరి పోతన్న, నాయకులు సతీష్ రెడ్డి,లడ్డు పోతన్న,బాలుతో పాటు తదితరులున్నారు.

## విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చిన ఎస్సై ఇమ్మడి రాజకుమార్



**కొత్తగూడ తెలంగాణ సేన.**:మండలం లోని వేలుబెల్లి ప్రాథమిక పాఠశాలలో సందర్శించి ఉపాధ్యాయులతో కలిసి చిన్నారులకు ( విద్యార్థిని విద్యార్థులకు) క్రమశిక్షణ మరియు రేపటి భవిష్యత్తును ఆత్మరక్షణ గురించి వివరించారు. విద్యార్థులు తల్లిదండ్రులను గురువులను పెద్దలను గౌరవించాలి యువత ఎవరైనా చెడుగా వ్యవహరిస్తే వెంటనే తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలి మొబైల్ ఫోన్లు టీవీలు ఎక్కువగా చూడరాదు ప్రతిరోజు దినపత్రికలు చదవాలి జనరల్ నాలెడ్జి రోజువారి దినచర్య హెూంవర్క్ చేయాలి ఎవరైతే చెడు అలవాట్లకు బానిస అవుతారు వారితో స్నేహం చేయరాదు దూరంగా ఉండాలి క్రీడల్లో రాణించాలి. పరీక్ష ఫలితాల్లో మార్కులు తక్కువ వచ్చాయని ఎవరు దిగులు పడొద్దు ఎవరైతే కష్టపడి చదివి పరీక్షలు రాస్తారో రేపటి భవిష్యత్తులో వారు ఉన్నత స్థానంలో ఉంటారు పలు అంశాలపై సూచనలు ఇచ్చిన కొత్తగూడ స్థానిక ఎస్సై ఇమ్మడి రాజకుమార్. వారి వెంట పోలీస్ శాఖ సిబ్బంది ఉన్నారుద.

## పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

### సీఐ మల్లేష్





**ముధోల్:ఆగష్టు 25:తెలంగాణ సేన న్యూస్ :** ముధోల్:ప్రతి ఒక్కరు కలిసి మెలసి ఉంటూ అన్ని మతాలకు చెందిన ప్రజలు శాంతియుత వాతావరణం లో పండుగలు జరుపుకుంటు మత సామరస్యానికి మండల సీఐ మల్లేష్ అన్నారు.మండల కేంద్రమైన ముధోల్ లోని పోలీస్ స్టేషన్ లో సోమవారం నిర్వహించిన శాంతి కమిటి సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ప్రతి మండపాల్లో నిర్వాహకులు పోలీసులు నిర్ణయించిన నియమాలను కచ్చితంగా పాటించాలని కోరారు. గణేష్ మండపాల నిర్వాహకులు నిమజ్జనం రోజు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకు సహకరించాలన్నారు. పరిమితికి మించి డీజె సౌండ్లను పెట్టరాదని హెచ్చరించారు. ఎలాంటి గొడవలకు తావులే కుండా శోభయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. పోలీసులు గణేష్ మండపాల నిర్వాహకులకు అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బిట్ల పెర్సిస్,ఉత్సవ కమిటీ అధ్యక్షులు రోళ్ల రమేష్,,మాజీ సర్పంచ్ అనిల్, వీడిసి అధ్యక్షులు విట్టల్, వెంకటేష్. మాజీ ఎంపీటీసీ పోతన్న. మాజీ ఉపసర్పంచ్ మోహన్.నాయకులు రావుల గంగారెడ్డి.కోరి పోతన్న. ఖలీధ్ పటేల్. కిషన్ పటేల్ గణపతి మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# వరాలు ఇచ్చే సత్యదేవుడు భోసి వరసిద్ధి కర్ర వినాయకుడు

### రేపటి నుంచి ప్రారంభంకానున్న సిద్ధి వినాయకుడి ఉత్సవాలు

### ఉత్సవం కోసం ఏర్పాట్లు పూర్తి



**తానూర్:ఆగష్టు 25:తెలంగాణ సేన న్యూస్..:** నిర్మల్ జిల్లా: భోసి (తానూర్) తానూర్ మండలం, భోసి గ్రామంలోని శ్రీ వరసిద్ధి (కర్ర) వినాయక స్వామి దేవాలయంలో రేపటి నుంచి వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. హిందూ జన ఐక్యత కోసం బాల గంగాధర్ తిలక్ ప్రారంభించిన గణేశ్ ఉత్సవాల స్ఫూర్తితో భోసి గ్రామ పెద్దలు ఎన్నో సంవత్సరాల నుంచి ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.

తెలంగాణలోనే అతి పురాతన కర్ర వినాయకుడు భోసి గ్రామంలో గణేశ్ ఉత్సవాలు మొదలైనప్పటి నుంచి ప్రతి సంవత్సరం పండుగ వాతావరణం నెలకొంటుంది. శ్రావణ మాసంలో పురాణ ప్రవచనాలతో పాటు ఏడు రోజుల పాటు తాళ సప్తా కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీ. 1963వ సంవత్సరంలో నిర్మల్‌కు చెందిన పాలకొండ గుండ్రాజి అనే కొయ్య బొమ్మల కళాకారుడితో ప్రత్యేకంగా ఒక కర్ర వినాయకుడిని తయారు చేయించి, అప్పటి నుంచి ఆ గణపతిని ప్రతిష్ఠించి భక్తి శ్రద్ధలతో పూజిస్తున్నారు. తెలంగాణలోనే అత్యంత పురాతనమైన కర్ర వినాయక ఉత్సవాలు ఇక్కడ జరగడం విశేషం.

**భక్తుల కోరికలు తీర్చే దైవంగా...**

ఈ కర్ర వినాయకుడు "శ్రీ వరసిద్ధి వినాయకుడు"గా కొలవబడుతూ కేవలం గ్రామ ప్రజలకే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల భక్తుల కోరికలను కూడా తీర్చే దైవంగా మహిమలను చాటుకుంటున్నాడు. భోసి గ్రామంలో సుమారు 130 మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఉండటం స్వామివారి కృపాకటాక్షాలకు నిదర్శనమని గ్రామ ప్రజలు చెబుతున్నారు.

**పర్యావరణ పరిరక్షణకు ఆదర్శం**

భోసి గ్రామంలో ఒకే ఒక్క మట్టి గణపతిని ప్రతిష్ఠించి, ఉత్సవాలు నిర్వహించడం ద్వారా గ్రామ ప్రజలు పర్యావరణాన్ని కాపాడడంలో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా భక్తి ప్రపత్తులతో జరుపుకునే ఈ ఉత్సవాలు ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించబడుతున్నాయి. గణపతి నవరాత్రి ఉత్సవాలు ఆగస్టు 27, 2025 నుంచి సెప్టెంబర్ 6, 2025 వరకు జరుగుతాయి.

# బిందేశ్వర్ ప్రసాద్ మండల జయంతి



**భైంసా,ఆగస్టు 25( తెలంగాణ సేన న్యూస్):** పట్టణంలోని బీసీ ఉద్యమ నేత సుంకెట పోశేట్టిదనివాసంలో బిందేశ్వర్ ప్రసాద్ మండల జయంతిని పురస్కరించుకొని, ఆయన చిత్రపటానికి బీసీ ఉద్యమ నేత సుంకెటపో శెట్టి ఆధ్వర్యంలో పూలమాల లను వేసి ఘనంగా నివాళులు అర్పించారు,ఈసందర్భంగా నాయకులు పోశేట్టి మాట్లాడుతూ... బీపీ మండల అంటె బిందేశ్వర్ ప్రసాద్ మండల అని ఈ మహనీయుడు బీహార్ లోని సహరసలో ఆగస్టు 25 యాదవ కుటుంబం లో జన్మించారు,ఈయన 1968. న బీహార్ ముఖ్య మంత్రి గా కాంగ్రెస్ మద్దతు అయ్యారు, కానీ కాంగ్రెస్ నాయకుల అవినీతి పై కమిషన్ వేయగా, ఆ రిపోర్టుబయటకు రావద్దన్న ఇందిరా గాంధీ కోరికను తిరస్కరించడంవల, కాంగ్రెస్ మద్దతు ఉపసంహరించు కోవడం తో 30. రోజుల్లో రాజీనామా చేశారు,1972,1977, 1980వరకు పార్లమెంట్ సభ్యునిగా పని చేశారు, ఆ తర్వాత 1978లో ఏర్పడ్డ జనతా పార్టీ మొరార్జీ ప్రభుత్వం బీపీ మండల ఆధ్వర్యంలో రెండవ కమీషన్ ఏర్పాట్ చేసింది,1979 జనవరి 1న నియమించబడిన బీపీ మండల కమిషన్ ఓబీసీ లకు గుర్తించుటకు 11ప్రమాణాలను తీసుకుంది, వాటిని సామాజిక, ఆర్థిక, విద్యా, అనే మూడు ప్రధాన శిరికలకింద వర్గీకరించింది, దేశం లో 3743 కులాలకు చెందిన జనాభాలో 52శాతం గల వారిని వెనక బడిన తరగతులు గా గుర్తించింది, జాతీయ స్థాయిలో బీసీ సంఘాల పోరాటం వల్ల వీపీ సింగ్ నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఆగస్టు 7, 1990 న మండల కమిషన్ సిఫార్సు ప్రకారం విద్యా, ఉద్యోగాల్లో ఇతర వెనక బడిన తరగతులకు రిజర్వేషన్ లు ఇస్తున్నట్లు ప్రకటించింది,ఆగస్టు 13న ఉత్తర్వులు జారీచేసింది,దీనికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా బీజేపీ మందిరం పేరుతో రథ యాత్ర చేసి బీసీల విషయాన్ని పక్కా దారి పట్టించింది, మండల సిఫార్సులను అనుకూలంగా జాతీయ స్థాయిలో శరత్ యాదవ్, ములాయం సింగ్ యాదవ్, లాలూ ప్రసాద్ యాదవ్ లాంటి వారు ఓబీసీ లకు నాయకత్వం వహించి అగ్రభాగాన నిలిచారు,1990 సెప్టెంబర్ లో కొందరు సుప్రీం కోర్టులో ప్రభుత్వ ఉత్తర్వులకు వ్యతిరేకంగా కేసు వేసి ప్రభుత్వ ఉత్తర్వులు రాజ్యాంగాప్రమానికతను, అందులో ప్రధానంగా కులం వెనుకు బాటు తనానికి నమ్మకమైన, సూచిక కాదని సవాల్ చేశారు. సుప్రీం కోర్టు 5గురు న్యాయ మూర్తుల ధర్మాసనం ప్రభుత్వ ఉత్తర్వులను తాత్కాలికంగా, నిలిపి వేసినప్పటికీ 16నవంబర్ 1992తుది తీర్పులో కులం వెనుక బాటు తనానికి ఆమోదమైన సూచికఅని అభిప్రాయ పడింది. ప్రభుత్వ ఉత్తరాలను సమర్థించింది. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ లలో ఓబీసీలకు రిజర్వేషన్ల ను చివరకు 1992అమలులోకి వచ్చాయి. కాని 1993ఇందిరా సహాని కేసులో సుప్రీం కోర్టు ఓబీసీ రిజర్వేషన్ల కు క్రిమిలేయర్ మెలిక పెట్టింది. మండల 40సిఫార్సు లలో 39. సిఫార్స్ లు ఇప్పటికీ అమలు కావడం లేదు. కేవలం 1సిఫార్స్ మాత్రమే అసంపూర్తిగా అమలు ఔతుంది. దాని ప్రకారం 27శాతం రిజర్వేషన్ లను అమలు చేస్తున్నప్పటికీ,ప్రభుత్వాలకు, బీసీల పై ఇప్పటికీ చిత్త శుద్ధి లేక పోవడం తో ఓబీసీ లకు ఇంత వరకు ప్రాతి నిధ్యం తక్కువగానే, ఉంది. కావున ఇకనైనా బీపీ మండల కమిషన్ నివేదికను పూర్తి స్థాయిలో అమలు చేసే పార్టీలకే బీసీల మద్దతు నిచ్చి బీసీల చిరకాలపు కోరికలను నెరవేర్చు కోవాలంటే బీపీ మండల కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం బీసీలకు న్యాయం చేయాలనిపోశెట్టి అన్నారు.

# ఆర్జీయూకేటీలో ఎలక్ట్రిక్ వాహనాలపై వర్క్ షాప్ విజయవంతం



**తెలంగాణ సేన ( బాసర ప్రతినిధి ) ఆగస్టు 25 :** నిర్మల్ జిల్లా :-ఆర్జీయూకేటీలో ఆగస్టు 22 నుండి 25 వరకు మూడు రోజులపాటు నిర్వహించిన "ఎలక్ట్రిక్ వాహనాలపై హ్యాండ్స్-ఆన్ వర్క్ షాప్" విజయవంతంగా ముగిసింది. ఈ వర్క్షాప్‌ను భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ) ఆధ్వర్యంలోని నేషనల్ మిషన్ ఆన్ పవర్ ఎలక్ట్రానిక్స్ టెక్నాలజీ సహకారం అందించింది.ముఖ్యఅతిథి వీసీ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్ మాట్లాడుతూ, "ప్రపంచం వేగంగా ఎలక్ట్రిక్ మొబిలిటీ వైపు పయనిస్తున్న ఈ సమయంలో, ఆర్జీయూకేటీ వంటి విశ్వవిద్యాలయాలు విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలు, ప్రయోజనాత్మక అనుభవం అందించడం అత్యంత అవసరం. ఇలాంటి వర్క్షాప్‌లు కేవలం శిక్షణ కార్యక్రమాలు మాత్రమే కాకుండా, భవిష్యత్ ఆవిష్కరణలకు పునాదిగా నిలుస్తాయి అని అన్నారు. అలాగే, మన విద్యార్థులు దేశం యొక్క స్వచ్ఛ శక్తి , స్థిరమైన రవాణా లక్ష్యాలను సాధించడంలో ముందుండాలని విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుంది. ఈవీ రంగంలో కొత్త ఆలోచనలు, పరిశోధనలతో ముందుకు రావాలని నేను విద్యార్థులను కోరుకుంటున్నాను" అని వీసీ ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థలు, పరిశ్రమల నుండి వచ్చిన విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు సహా మొత్తం 75 మంది ఔత్సాహికులు పాల్గొన్నారు. వారందరికీ అభినందనలు తెలిపారు %ూూ/ూణ% ప్రొఫెసర్ ఇ. మురళీదర్శన్, %జుజు% విభాగాధిపతి డాక్టర్ రాకేశ్ మరియు మొత్తం ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాన్ని ఈ కార్యక్రమాన్ని సకాలంలో, ప్రభావవంతంగా నిర్వహించినందుకు అభినందించారు.డాక్టర్ నామాని రాకేశ్ మాట్లాడుతూ భవిష్యత్ లో "ఈవీ ప్రోటోటైప్‌లో సోలార్-అసిస్టెడ్ ఛార్జింగ్, మెరుగైన బ్యాటరీ కూలింగ్ సిస్టమ్స్, అధిక సామర్థ్యం కలిగిన మోటార్ కంట్రోల్ యూనిట్లు వంటి ఆధునిక సాంకేతికతలను ఏకీకృతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. పరిశ్రమ భాగస్వామ్యంతో మరిన్ని పరిశోధనలు, వాణిజ్యీకరణకు కృషి చేస్తాము" అని తెలిపారు.ఈ కార్యక్రమం జ్ఞాన మార్పిడి, నెట్‌వర్కింగ్‌కు వేదికగా నిలిచి, భారతదేశం యొక్క స్వచ్ఛ శక్తి, ఎలక్ట్రిక్ మొబిలిటీ లక్ష్యాలకు తోడ్పడే విధంగా నైపుణ్యాలు పెంపొందించడానికి దోహదపడిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ లక్ష్మణ్ ముత్యం, హెచ్ ఓ డి డాక్టర్ బావుసింగ్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### తహసిల్దార్ నాయకుల వినతి




ముధోల్, 25ఆగస్టు(తెలంగాణ సేన న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇ చ్చిన హామీలను తక్షణమే అమలు చేయకుండా విఫలమైందని మండల బీజేపీ అధ్యక్షులు కోరి పోతన్న అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ముధోల్ లోని తహ సిల్దార్ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ ఆదేశాల మేరకు తహసిల్దార్ శ్రీ లతకు వినతిపత్రాన్ని అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల భారీ వర్షాలకు నష్టపోయిన రైతుల పంట పొలాలను గుర్తించి నష్ట పరిహారం అందజేయాలన్నా రు. ఇప్పటివరకు రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదన్నారు. అర్హులైన వారిని గుర్తించి కొత్త పింఛన్లను మంజూరు అయ్యేవిధంగా చూ డాలని పేర్కొన్నారు. ఇండ్లు లే ని పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి ఇంటి స్థలాల ను తక్షణమే అందజేయాలని వినతిపత్రంలో కోరారు. ఈ కా ర్యక్రమంలో బిజెపి నాయకులు తాటివార్ రమేష్, దేవోజీ భూమేష్, ధర్మపురి శ్రీనివాస్,జీవ న్, మోహన్ యాదవ్, లడ్డు పో తన్న, శంకర్,బత్తి నోళ్ళ సాయి , సోషల్ మీడియా కోఆర్డినేటర్ దర్బార్ నరేష్,అనిల్ ,నాయకులు ఉన్నారు.

# నానో యూరియా వాడండి



మహబుబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం తెలంగాణ సేన ఆగష్టు 25 : సోమవారం రోజున చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి రైతు వేదికలో రైతులకు సాధారణ యూరియాకు బదులు నానో యూరియా వాడడం వలన కలిగే లాభాలు గురించి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి విజయ నిర్మల గారు వివరించడం జరిగినది దీని ధర తక్కువ మరియు సులభంగా అందుబాటులో ఉంది కావున రైతు సోదరులు నానో యూరియా వాడగలరని రైతులకు సూచించడం జరిగినది అలాగే మరిపెడ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ చంద్ర గారు నానో యూరియా గురించి తెలపడం జరిగినది ఏవో భాస్కర్ మరియు ఏఈఓ శిరీష రైతు సోదరులు పాల్గొన్నారు

# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి...

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### 206 దరఖాస్తుల రాక





**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు – 25 ( తెలంగాణ సేన ) :** ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మొత్తం దరఖాస్తులు 206 వచ్చాయి. రెవెన్యూ శాఖకు సంబంధించి 77, గృహ నిర్మాణ శాఖకు 30, డీఆర్డీఓకు 26, జిల్లా విద్యాధికారి కార్యాలయం 12, శ్రీ రాజరాజేశ్వర ఆలయ ఈవో కు 9, ఉపాధి కల్పన శాఖకు 8, జిల్లా సంక్షేమ అధికారి, ఎస్డీసీకి 6 చొప్పున, మైనార్టీ సంక్షేమ శాఖ, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి ఐదు చొప్పున, జిల్లా పంచాయతీ కార్యాలయానికి 4, ఎస్పీ ఆఫీస్ కు 3, జిల్లా వ్యవసాయ అధికారి, డీసీఎస్ఓ, ఎల్డీఎం, జిల్లా నీటి పారుదల శాఖ, జిల్లా రవాణా శాఖకు రెండు చొప్పున, జిల్లా వైద్యాధికారి, ఎస్సీ కార్పొరేషన్, డీవైఎస్ఓ, డిస్ట్రిక్ట్ వెటర్నరీ కార్యాలయం, ఈ డీ ఎంకు ఒకటి చొప్పున వచ్చాయి. కార్యక్రమంలో గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, జెడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
మంగళవారం 26 - 08 - 2025

## తిరుపతి వెళ్లే విమానంలో సాంకేతిక లోపం.. మూడుసార్లు టేకాఫ్ అయ్యి.. రన్‌వేపైకే రిటర్న్!




హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్లాల్సిన అలయన్స్ ఎయిర్‌లైన్స్ విమానంలో టెక్నికల్ లోపం తలెత్తింది. మూడుసార్లు టేకాఫ్ విఫలమై ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లాల్సిన విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. శంషాబాద్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయల్దేరిన అలయన్స్ ఎయిర్‌లైన్స్ విమానం టెక్నికల్ ఇష్యూ కారణంగా టేకాఫ్ అయిన కొద్దిసేపటికే మళ్లీ ల్యాండ్ అయ్యింది. ఇలా ఒక్కటి కాదు.. వరుసగా మూడు సార్లు జరగడంతో ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు.శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి అలయన్స్ ఎయిర్‌లైన్స్ విమానం టేకాఫ్ అయిన వెంటనే ఏదో సాంకేతిక లోపం ఉన్నట్లుగా పైలట్ గమనించాడు. వెంటనే అప్రమత్తమైన పైలట్ మళ్లీ ల్యాండ్ చేశారు. అలా వరుసగా మూడుసార్లు ప్రయత్నించినప్పటికీ సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. దీంతో అరగంటకు పైగా విమానం రన్‌వేపైనే చక్కర్లు కొట్టింది. చివరకు సాంకేతిక లోపం కారణంగా విమానాన్ని టేకాఫ్ చేయలేకపోతున్నామని ఎయిర్‌లైన్స్ సిబ్బంది అనౌన్స్ చేశారు. ఆ సమయంలో విమానంలో దాదాపు 37 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ హఠాత్పరిణామంతో వారంతా కంగారు పడిపోయారు. అయితే ప్రయాణికుల భద్రతకు ఎటువంటి ప్రమాదం లేదని ఎయిర్‌లైన్స్ అధికారులు నమ్మకం కల్పించారు. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు

## సరైన సమయంలో రాజకీయాల్లోకి వస్తా.. నారా రోహిత్ కీలక వ్యాఖ్యలు



నారా రోహిత్ పొలిటికల్ ఎంట్రీపై స్పందించారు. సరైన సమయంలోనే రాజకీయాల్లోకి వస్తానని స్పష్టం చేశారు. తిరుపతిలో సుందరకాండ సినిమా ప్రమోషన్లలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు నారా రోహిత్ పొలిటికల్ ఎంట్రీపై ఇటీవల ఏపీ రాజకీయాల్లో చర్చ జరుగుతోంది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఆయన రాజకీయాల్లోకి వస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలోనే నారా రోహిత్ స్పందించారు. తాను పొలిటికల్ ఫ్యామిలీ నుంచి వచ్చానని ఆయన గుర్తుచేశారు. సరైన సమయంలోనే రాజకీయాల్లోకి వస్తానని స్పష్టం చేశారు.నారా రోహిత్ నటించిన సుందరకాండ సినిమా ఈ నెల 27వ తేదీన విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా సుందరకాండ టీమ్ ఇవాళ తిరుపతిలో పర్యటించింది. ఈ సందర్భంగా పొలిటికల్ ఎంట్రీపై మీడియా అడిగిన ప్రశ్నకు నారా రోహిత్ సమాధానమిచ్చారు. సరైన సమయంలో తన పొలిటికల్ ఎంట్రీ ఉంటుందని బదులిచ్చారు. కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని తెలిపారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇంకా ఏపీలో ఉద్యోగ అవకాశాలు రావాల్సి ఉందని చెప్పారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని తెలిపారు

## చంద్రబాబులో భయం మొదలైంది.. అంబటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు



ఏపీలో ఎన్నికలొస్తే చంద్రబాబు నాయుడు చిత్తుగా ఓడిపోతారని అంబటి రాంబాబు అన్నారు. జగన్ మళ్లీ సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఏపీలో ఇప్పటికిప్పుడు ఎన్నికలొస్తే చంద్రబాబు నాయుడు చిత్తుచిత్తుగా ఓడిపోవడంఖాయమని మాజీ మంత్రి,వైసీపీ నేత అంబటి రాంబాబు తెలిపారు. కేవలం 15 నెలల కాలంలోనే జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారనే సంకేతాలు వచ్చాయని పేర్కొన్నారు. జగన్ అధికారంలోకి వస్తాడని ప్రజలకు అర్థమైందని.. అందుకే చంద్రబాబు భయపడుతున్నారని తెలిపారు. చంద్రబాబు పెద్దాపురం స్పీచ్‌లో ఇదే కనిపించిందని వ్యాఖ్యానించారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే చంద్రబాబు చిత్తుచిత్తుగా ఓడిపోతారని తెలిపారు.చంద్రబాబులో భయం మొదలైందని.. భూత వైద్యుడిని సంప్రదిస్తే ధైర్యం వస్తుందని అంబటి రాంబాబు ఎద్దేవా చేశారు. రాజమండ్రిలో అంబటి మీడియాతో మాట్లాడుతూ.. ఈసారి ఎన్నికలు జరిగితే కూటమి ఓడిపోతుందని చంద్రబాబుకు అర్థమైందని అన్నారు. సింగపూర్‌లోని ఇన్వెస్టర్లకు కూడా ఇది అర్థమైందని చెప్పారు. ఆ భయంతోనే చంద్రబాబు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలే అని ఆయన స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు ఈ దుస్థితికి పడిపోయిందంటే దానికి కారణం చంద్రబాబే అని ఆరోపించాడు. చంద్రబాబు దుర్మార్గం కారణంగానే పోలవరం ప్రాజెక్టు ఆలస్యమైందని చెప్పారు. కమీషన్ల కోసం కక్కుర్తి పడి చంద్రబాబు ఈ ప్రాజెక్టు చేపట్టారని.. కాపర్ డ్యామ్ నిర్మాణం పూర్తి చేయకుండా డయాఫ్రమ్ వాల్ నిర్మాణం చేపట్టారని వివరించారు. అందువల్లే డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్నదని స్పష్టం చేశారు. కానీ ఈ నెపాన్ని జగన్‌పై నెట్టడానికి చంద్రబాబు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కట్టుకథలు చెప్పి ప్రజలను మోసం చేయడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా చంద్రబాబు తన తీరు మార్చుకుని సక్రమ పరిపాలన చేయాలని అంబటి రాంబాబు హితవు పలికారు. సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అయ్యిందని పెద్దాపురం సభలో చంద్రబాబు అన్నారని గుర్తుచేశారు. సూపర్ సిక్స్ ఏ విధంగా సక్సెస్ అయ్యిందో చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సులో తిరుపతి, శ్రీశైలం, అన్నవరం వెళ్లవచ్చని చంద్రబాబు చెప్పారని.. డైరెక్ట్‌గా ఎలా వెళ్లవచ్చో సమాధానం చెప్పాలని అన్నారు. చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలే అని నిర్ధారణ అయ్యింద

## కొనసాగుతున్న కృష్ణమ్మ పరవళ్లు.. శ్రీశైలం ప్రాజెక్టు 10 గేట్లు ఎత్తివేత



ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. జలాశయం 10 స్పిల్‌వే గేట్లను 18 అడుగుల మేర ఎత్తి 4,18,060 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. స్పిల్‌వే గేట్లను 18 అడుగుల మేర ఎత్తి 4,18,060 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 4,71,386 క్యూసెక్కులు కాగా, ఔట్‌ఫ్లో5,05,150క్యూసెక్కులుగాఉంది. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్‌నుంచి 30 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 21,775 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 881.50 అడుగుల మేర నీరుఉంది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 196.11 టీఎంసీల నీరు నిల్వ ఉందిని అన్నారు. 14 నెలలకే ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఆత్మవిశ్వాసం కోల్పోయారని అన్నారు

## 1500 కోట్ల విలువైన టీటీడీ భూమిని టూరిజం శాఖకు ఎలా ఇస్తారు..



బీఆర్‌నాయుడిని ప్రశ్నించిన భూమన ఎ టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఆధ్వర్యంలో తిరుమలలో భూ ఆక్రమణలు జరుగుతున్నాయని మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. దేవుడి భూమిని రక్షించాల్సినబాధ్యత ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడికి లేదా అని ప్రశ్నించారు. తిరుపతిలో భూమనమీడియాతో మాట్లాడుతూ.. భూఆక్రమణలపై బీఆర్ నాయుడు, చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. టీటీడీ చైర్మన్ బీఆర్‌నాయుడుఆధ్వర్యంలో తిరుమలలోభూఆక్రమణలు జరుగుతున్నాయని మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. దేవుడిభూమిని రక్షించాల్సిన బాధ్యతముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడికి లేదా అని ప్రశ్నించారు. తిరుపతిలో భూమన మీడియాతో మాట్లాడుతూ.. భూ ఆక్రమణలపై బీఆర్ నాయుడు, చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అలిపిరి రోడ్డులోని రూ.1500 కోట్లకుపైగా విలువ చేసే 25 ఎకరాల టీటీడీ భూమిని టూరిజం శాఖకు ఎలా కేటాయిస్తారని భూమన కరుణాకర్ రెడ్డి ప్రశ్నించారు. ఆలయానికి సంబంధించిన భూమిని టూరిజానికి ఇవ్వడం నేరమని.. ఆలయ భూములను పర్యాటకానికి కట్టబెట్టడంపై టీటీడీ బోర్డు మీటింగ్‌లో తాము అభ్యంతరాలు తెలిపామని తెలిపారు. కానీ తమ అభ్యంతరాలను తిరస్కరించారని మండిపడ్డారు. అత్యంత విలువైన భూమి అన్యాక్రాంతం అవుతోందని.. దేవుడి భూమిని రక్షించాల్సిన బాధ్యత చంద్రబాబుకు లేదా అని ఆయన ప్రశ్నించారు.టీటీడీ భూమిని టూరిజం శాఖకు ఎందుకు ఇస్తున్నారని భూమన ప్రశ్నించారు. టీటీడీ చరిత్రలో ఎన్నడూ ఇలా జరగలేదని తెలిపారు. వాణిజ్య అవసరాల కోసం దేవుడి భూమిని వాడుకుంటారా అని మండిపడ్డారు. అత్యంత పవిత్రమైన టీటీడీ ల్యాండ్‌ను టూరిజానికి ఇవ్వడమేంటని.. మరెక్కడైనా ఉన్న ప్రభుత్వ భూమిని టూరిజానికి ఇవ్వొచ్చు కదా అని ప్రశ్నించారు. అరవిందో హాస్పిటల్, టాటా క్యాన్సర్ ఆస్పత్రి మధ్యలో ఉన్న రూ.1500 కోట్ల విలువైన 20 ఎకరాల స్థలాన్ని ఒబెరాయ్ హోటల్‌కు ఇవ్వాలని చూస్తున్నారని ఆరోపించారు. తిరుపతి రూరల్, రేణిగుంట, చంద్రగిరి మండలంలో రెవెన్యూ భూమి ఇవ్వొచ్చు కదా అని సూచించారు

## బంగాళాఖాతంలో అల్పపీడనం..! తెలంగాణలో ఈ జిల్లాల్లో రెండురోజులు భారీ వర్షాలు..!

తెలంగాణలో రాగల నాలుగు రోజులు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. వాయువ్య బంగాళాఖాతం, ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాల్లో రాబోయే 24గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని చెప్పింది. తెలంగాణలో రాగల నాలుగు రోజులు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. వాయువ్య బంగాళాఖాతం, ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాల్లో రాబోయే 24గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని చెప్పింది. ఈ క్రమంలో ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల్య, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది.సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ,సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం,సిద్దిపేట,యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు పడే సూచనలున్నాయని పేర్కొంది.మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగాతేలికపాటిజల్లులు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. బుధవారంఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు,కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. గురువారం ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది



## కాంగ్రెస్ నేతల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే హైడ్రా పనిచేస్తుంది.. కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



హైడ్రా అరాచకాలతో హైదరాబాద్ నగర వృద్ధి అతలాకుతలమైందని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌లో సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి అక్రమంగా కట్టిన ఇంటిని కూల్చే దమ్ము హైడ్రాకు ఉందా అని ప్రశ్నించారు. %ఖు=% ఎ హైడ్రా అరాచకాలతో హైదరాబాద్ నగర వృద్ధి అతలాకుతలమైందని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌లో సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి అక్రమంగా కట్టిన ఇంటిని కూల్చే దమ్ము హైడ్రాకు ఉందా అని ప్రశ్నించారు.పేదలఇళ్లు కూలగొడుతున్న హైడ్రా, పెద్దల జోలికి మాత్రంవెళ్లడం లేదని మండిపడ్డారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కూకట్‌పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ హైడ్రా తన ఇల్లు కూల్చివేస్తుందన్న భయంతో ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే హైడ్రా పని చేస్తుందని ఆరోపించారు. పేదవాళ్ల కడుపు కొట్టడం, బిల్డర్లను బెదిరించడం, ఆర్ఆర్ టాక్స్ పేరుతో వసూళ్లు చేస్తున్నారని ప్రధానమంత్రి స్వయంగా చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలన వర్సెస్ కాంగ్రెస్ 20 నెలల పాలనబీఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఎన్నడూ రియల్ ఎస్టేట్‌లో నాయకులు వేలు పెట్టలేదని, కబ్జాలు, గూండాగిరి చేయలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. కానీ 20 నెలల్లోనే హైడ్రా పేరుతో కాంగ్రెస్ నాయకులు అరాచకం సృష్టించారని దుయ్యబట్టారు. కోర్టు ఆర్డర్ ఉన్నా కూడా పట్టించుకోకుండా పేదల ఇళ్లు కూల్చివేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్లలో రెండు లక్షల 85 వేల కోట్ల అప్పు చేస్తే, రేవంత్ రెడ్డి 20 నెలల్లోనే రెండు లక్షల 20 వేల కోట్ల అప్పు చేశారని విమర్శించారు. కేసీఆర్ ఆ అప్పుతో హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు, అత్యాధునిక ఆసుపత్రులు, మురుగునీటి శుద్ధి కేంద్రాలు కట్టారని, కానీ రేవంత్ ఒక్క కొత్త బ్రిడ్జి కానీ, మోరీ కానీ కట్టిండా అని ప్రశ్నించారు. కేసీఆర్ 70 లక్షల మంది రైతు ఖాతాల్లో 70 వేల కోట్లు వేస్తే, రెండు లక్షల కోట్ల అప్పు చేసిన రేవంత్ ఏం చేశారని నిలదీశారు. 200 ఉన్న పెన్షన్‌ను కేసీఆర్ ప్రభుత్వం 2000 చేస్తే, రేవంత్ ఏం చేసిందని అడిగారు.సీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్ల కాలంలో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోయిందని కేటీఆర్ అన్నారు. 2014లో గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉండేవారని గుర్తు చేశారు. కేసీఆర్ సీఎం అయిన ఆరు నెలల్లోనే తీవ్ర విద్యుత్ సమస్యను పూర్తిగా పరిష్కరించి, ఇళ్లలో, షాపుల్లో కనిపించే ఇన్వర్టర్లు, జనరేటర్లను కనిపించకుండా చేశారని చెప్పారు. హైదరాబాద్‌ను కులం, మతం, ప్రాంతం పేరు మీద రాజకీయాలు చేయకుండా, అన్నదమ్ములుగా ఏ పంచాయతీ లేకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసి చూపించామని అన్నారు. హిందూ ఆడబిడ్డలకు దసరా కానుకలు, ముస్లిం పేదలకు రంజాన్ తోఫాలు, క్రైస్తవులకు క్రిస్మస్ గిఫ్టులు ఇచ్చి పండుగలకు ప్రాధాన్యతనిచ్చినట్టు తెలిపారు. తెలంగాణకు గుండెకాయగా హైదరాబాద్‌ను కేసీఆర్ మార్చారని, అందుకే 2023లో ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా కాంగ్రెస్‌కు రాకుండా, మొత్తం గులాబీ జెండాకే నగర ప్రజలు ఓట్లు వేశారని అన్నారు

## రేవంత్ రెడ్డి.. తిట్టుడు బందు పెట్టి పాలనపై దృష్టి పెట్టు.. లేకపోతే జనాలు తిరగబడతరు జాగ్రత్త: హరీశ్ రావు ప్రభుత్వ వైఫల్యం వల్లే గ్రామాల్లో పారిశుధ్యం పడకేసిందని సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు



విమర్శించారు. గ్రామపంచాయతీల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి కూడా డబ్బులు లేవన్నారు. చెత్త సేకరణ చేసే దిక్కులేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి ఒక్కరోజైనా పారిశుధ్యంపై సమీక్ష చేయలేదని ధ్వజమెత్తారు. సిద్దిపేట: ప్రభుత్వ వైఫల్యం వల్లే గ్రామాల్లో పారిశుధ్యం పడకేసిందని సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు (%ఖుతీఅంస్త్ర ఖుశీ%) విమర్శించారు. గ్రామపంచాయతీల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి కూడా డబ్బులు లేవన్నారు. చెత్త సేకరణ చేసే దిక్కులేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి ఒక్కరోజైనా పారిశుధ్యంపై సమీక్ష చేయలేదని ధ్వజమెత్తారు. విషజ్వరాల బారినపడి ప్రజలు అప్పుల పాలవుతున్నారని చెప్పారు. గ్రామ పంచాయతీల నిర్వహణకు కేసీఆర్ ప్రభుత్వం రూ.300 కోట్లు ఇచ్చేందని, రేవంత్ 10 పైసలైనా ఇవ్వలేదని చెప్పారు. సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం తిమ్మాపూర్‌లో కొనతం మహేష్ (34), న్యాయని శ్రావణ్ కుమార్ (16) డెంగ్యూ బారినపడి మరణించారు. ఈ నేపథ్యంలో వారి కుటుంబాలను హరీశ్ రావు పరామర్శించారు.అనంతరం మాట్లాడుతూ.. 'కొనతం మహేష్, న్యాయని శ్రావణ్‌కుమార్‌డెంగ్యూతో మరణించడంబాధాకరం. గ్రామంలో దాదాపు 60 కుటుంబాల వారు డెంగ్యూతో హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. అనేకమంది ప్రైవేట్ ఆస్పత్రిలో డబ్బులు పెట్టి వైద్యం చేసుకునే పరిస్థితి వచ్చింది. కేసీఆర్ ప్రభుత్వంలో పల్లె ప్రగతి కార్యక్రమం చేసి ఊరురా ట్రాక్టర్ ట్రాలీ ఇచ్చి ప్రతినెల గ్రామపంచాయతీకి నిధులు ఇచ్చేది.నేడు పంచాయతీ సెక్రెటరీలు అప్పుల పాలై సమ్మె ప్రకటించే పరిస్థితి వచ్చింది.గ్రామపంచాయతీ వర్కర్లకు జీతాలు రావడం లేదు. గ్రామపంచాయతీలో దోమలకు స్ప్రే చేద్దామన్నా, బ్లీచింగ్ పౌడర్ చల్లాలన్నా డబ్బులు లేవు. ట్రాక్టర్లలో డీజిల్ పోయడానికి డబ్బులు లేవు. చెత్త సేకరణ జరగడం లేదు. గ్రామాలంతా అయోమయం, గందరగోళం అయిపోయాయి. ఊర్లకు ఊర్లు మంచాన పడుతున్నాయి. వైరల్ ఫీవర్‌లకే అప్పుల పాలై ప్రజలు రూ.లక్షల్లో ఖర్చు చేసే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వ దవాఖానలపై ప్రజలకు నమ్మకం పోయి, వైద్యం కరువైపోయి ప్రైవేట్‌లో లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. రేవంత్ రెడ్డికి మాటలు ఎక్కువ చేతలు తక్కువ.. ఎక్కడైనా ముఖ్యమంత్రి పర్యటించారా? కనీసం పారిశుద్ధ్యంపై సమీక్ష నిర్వహించారా?బీఆర్ఎస్ ప్రభుత్వం దోమలు రాకుండా రాష్ట్రమంతా స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. పల్లెల్లో ప్రజలు, హాస్టళ్లలో విద్యార్థులు ఆసుపత్రుల పాలయ్యారు. రైతులు రోడ్లపై పడ్డారు.. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే మేల్కొని గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయాలి. గ్రామపంచాయతీలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి విషజ్వరాలు రాకుండా కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. పట్టణాల్లో, గ్రామాల్లో కనీసం మోరీలు బాగుచేసే పరిస్థితిలో ప్రభుత్వం లేదు. గ్రామ పంచాయతీల నిర్వహణపై చర్చకు ప్రభుత్వం సిద్ధమా అని నేను అడుగుతున్నా. కేసీఆర్ ఉన్నప్పుడు నెలకి రూ.300 కోట్లు గ్రామపంచాయతీలకు ఇచ్చేవారు. రేవంత్ రెడ్డి కనీసం పది పైసలైన ఇచ్చాడా?. మీ ఇంటలిజెన్స్ నెట్‌వర్క్ ఏం చేస్తున్నది. ప్రతిపక్ష నాయకులను ఇబ్బంది పెట్టడమే తప్ప ప్రజల ఇబ్బందులను మీకు చెప్పడం లేదా. నీ పాలన ఎంతసేపూ ప్రతిపక్షాలపై కుట్రలు, కేసీఆర్ ఇబ్బందులు పెట్టడమే తప్ప నువ్వు చేసింది ఏముంది.యూరియా బస్తాల కోసం రైతులు మబ్బుల మూడు గంటలకు క్యూలో నిలబడే పరిస్థితి వచ్చింది. యూరియా బస్తాలు దొరకడం లేదు. కానీ ఏ ఊరికి పోయినా బెల్ట్ షాపులు మస్తు ఉన్నాయి. మందు మాత్రం ఫుల్లు.. యూరియా మాత్రం నిల్లు. మండలానికి వైన్ షాపు, బార్ షాపు పెడతాడట. కానీ దావఖానలో ప్రజలకు మందులు లేవు. రైతులకు యూరియా సంచులు లేవు. తులం బంగారం దేవుడెరుగు కానీ యూరియా బస్తాలే బంగారం అయ్యాయి. ఒకప్పుడు కేసీఆర్ ప్రభుత్వంలో 26వేల మెట్రిక్ టన్నుల యూరియాను తెచ్చి స్టాక్ పెట్టాం. ఇప్పుడు కనీసం 3 వేల మెట్రిక్ టన్నులు కూడా రాలేదు. కేసీఆర్ ఉన్నప్పుడు ఊరికే లారీలు వచ్చేది. యూరియాని అక్కడే అందించే వాళ్లం. రేవంత్ పాలన రైతులకు కాలరాత్రులను మిగిల్చింది. యూరియా కోసం జాగారాలు చేసే పరిస్థితి ఏర్పడింది. ఒక యూరియా బస్తా దొరికితే లాటరీ దొరికినట్టు అనుకునే పరిస్థితి వచ్చింది.డెంగ్యూతో మరణించిన యువకుల తల్లిదండ్రుల కడుపుకోతకు ఎవరు బాధ్యులు. ప్రభుత్వ నిమహేష్, శ్రావణ్ చనిపోయారు. వారివి ప్రభుత్వ హత్యలు. ముమ్మాటికి ప్రభుత్వ వైఫల్యం వల్లే చనిపోయారు. రేవంత్ రెడ్డికి తిట్లు తప్ప పరిపాలన చాతకావడం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చెప్పాడు. తిట్టుడు బందు పెట్టి పాలనపై దృష్టి పెట్టు రేవంత్ రెడ్డి. లేకపోతే జనాలు తిరగబడతారు జాగ్రత్త.' అని హరీశ్ రావు అన్నారు

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY తెలుగు దినపత్రిక
మంగళవారం 26 - 08 - 2025

# వినాయకుడికి విదేశాల్లోనూ పూజలు.. పేర్లు వేరైనా మూర్తి మాత్రం ఆయనే!

**శుభకార్యాల్లో హిందువుల తొలి పూజ గణనాథుడికే**
**థాయ్ ప్రజలకు అదృష్ట దేవతగా బొజ్జ గణపయ్య**
**ఇండోనేసియా కరెన్సీపై ఏకదంతుడి చిత్రం**
**కష్టాలను కడతేర్చే దైవంగా జపనీయుల పూజలు**

హిందూ సంస్కృతిలో పండుగలు, శుభకార్యాల్లో తొలి పూజ వినాయకుడికే! ఏటా వినాయక చవితికి వాడవాడలా విగ్రహాలు ఏర్పాటు చేసి భక్తులు పదకొండు రోజులు పూజలు చేస్తుంటారు. అయితే, మన దేశంలోనే కాదు విదేశాల్లోనూ వినాయకుడిని వివిధ రూపాలు, పేర్లతో భక్తులు కొలుచుకుంటారు. ప్రపంచంలో అత్యంత పురాతన ఆలయాల్లో ఒకటైన అంగ్ కోర్ వాట్ లోనూ గణపతి విగ్రహం ఉంది. పొరుగున ఉన్న నేపాల్ తో పాటు మయన్మార్, థాయ్ లాండ్, జపాన్ తదితర దేశాల్లోనూ బొజ్జ గణపయ్యను అక్కడి భక్తులు కొలుచుకుంటారు. పేర్లు వేరైనా మూర్తి మాత్రం ఆయనదే. ఇక ఏయే దేశాల్లో ఏకదంతుడు ఏయే పేర్లతో పూజలు అందుకుంటాడంటే..

### నేపాల్



నేపాలీయులు పండుగలు, కొత్త వ్యాపారాలు ప్రారంభించే సమయంలో, దశైన్ పండుగకు గణేశుడిని విస్తృతంగా పూజిస్తారు. దేశంలోని వివిధ ఆలయాల్లో గణపతి చిత్రం కనిపిస్తుంది.

### థాయిలాండ్



థాయిలాండ్ ప్రజలు మన గణపయ్యను ఫ్రా ఫికనెట్ అని పిలుచుకుంటారు. అదృష్టం, విజయాన్నిచ్చే దైవంగా ఆరాధిస్తారు. దేశంలో వివిధ ప్రాంతాల్లో వినాయకుడి ఆలయాలు కూడా ఉన్నాయి.

### కంబోడియా



కంబోడియాలోని పురాతన దేవాలయం అంగ్ కోర్ వాట్ లో వినాయక విగ్రహం కనిపిస్తుంది. అక్కడి ప్రజలు తాము చేపట్టిన పనిలో విజయం సాధించేందుకు వినాయకుడిని ప్రార్థిస్తారు.

### ఇండోనేసియా



జ్ఞానం, తెలివి తేటలు ఇచ్చే దైవంగా ఇండోనేసియా ప్రజలు గణేశుడిని కొలుస్తారు. ఇక్కడి కరెన్సీ నోట్లపైనా వినాయకుడి చిత్రం ఉంటుంది.
ఇండోనేసియాలో 1వ శతాబ్దానికి చెందిన విగ్రహాలు బయటపడ్డాయి.

### వియత్నాం




వియత్నాం ప్రజలకు గణేశుడు అత్యంత పూజనీయమైన దైవం. ప్రధానంగా వ్యవసాయదారులు గణపతిని పూజిస్తారు.

### జపాన్



జపాన్ లోని దాదాపు 250 ఆలయాల్లో 'కంగిటెన్' పేరుతో గణేశుడు పూజలు అందుకుంటున్నాడు. కష్టాలు తీర్చే దైవంగా అక్కడి ప్రజలు విశ్వసిస్తారు.

### చైనా



సంపద, శ్రేయస్సుకు చిహ్నంగా చైనీయులు గణేశుడిని పూజిస్తారు. స్థానిక ఆచారాలలో

గణపతిని పూజిస్తారు.

### టిబెట్



టిబెటన్ బౌద్ధమతంలో కలిసి వినాయకుడు స్థానికుల పూజలు అందుకుంటున్నాడు. టిబెట్ లో గణేశుడు వివిధ రూపాల్లో కనిపిస్తాడు. తమ రక్షక దేవతగా అక్కడి ప్రజలు కొలుచుకుంటారు.

### మయన్మార్

దేశంలోని ప్రముఖ ఆలయం శ్వేశాంద్ పగోడాతో పాటు వివిధ ఆలయాలలో వినాయకుడికి నిత్య పూజలు జరుగుతుంటాయి. అడ్డంకులను తొలగించే దైవంగా మయన్మార్ ప్రజలు వినాయకుడిని కొలుస్తారు.



బౌద్ధ ఆచారాలలో గణపతి పూజ కలిసి పోయింది.

### మంగోలియా



ఈ దేశంలో కొన్ని బౌద్ధ ఆచారాలలో గణేశుడిని పూజిస్తారు. అక్కడ ఆయనను రక్షకుడిగా, అదృష్ట దేవతగా భావిస్తారు.

# ఎప్పుడూ సోషల్ మీడియాలోనే ఉంటారా ? ఉద్యోగం రెడీ..!



ఎప్పుడు చూసినా సోషల్ మీడియాలో బిజీగా ఉండే వారిని చూస్తూనే ఉంటాం ఎక్కువ సమయం ఫోన్‌తోనే గడిపేవారు చాలా ఎక్కువమంది ఉంటారు..! ఇలాంటివారే కావాలని, ఉద్యోగం ఇస్తామని ఓ కంపెనీ సీఈఓ ఇచ్చిన జాబ్ ఆఫర్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ముంబయిలోని మాంక్ ఎంటర్‌టైన్‌మెంట్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు విరాజ్‌సేథ్ ఈ జాబ్ ఆఫర్ చేశారు.

### అర్హతలేం కావాలంటే

%" మాంక్-ఇలో పనిచేసేందుకు డూమ్ స్క్రోలర్స్ కావాలి. స్క్రీన్ స్క్రోల్ చేస్తూ తాజా విషయాలపై అవగాహన కలిగి ఉండాలి. ఉద్యోగానికి దరఖాస్తు చేసుకునేవారు కనీసం ఆరు గంటలు ఇన్‌స్టాగ్రాం, యూట్యూబ్ ను స్క్రోల్ చేయాలి. కంటెంట్ క్రియేటర్ కల్చర్‌లో నిమగ్నమై ఉండాలి. కంటెంట్ క్రియేటర్ల గురించి తెలిసి ఉండాలి " అని చేయాల్సిన పని గురించి విరాజ్ లింక్డిన్, ఇన్‌స్టాగ్రాం స్టోరీస్‌లో వివరంగా పోస్టు పెట్టారు. అలాగే హిందీ, ఇంగ్లీష్‌లో నైపుణ్యం ఉండాలని, ఎక్సెల్ వాడకం తెలిసి ఉండాలని రాసుకొచ్చారు. ఇది ఫుల్‌టైం ఉద్యోగం అని చెప్పారు. జీతం వివరాలను మాత్రం వెల్లడించలేదు.


### భిన్నాభిప్రాయాలు

ఈ ఉద్యోగ ప్రకటనపై సోషల్ మీడియా వేదికగా భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. " నేను 19 గంటలు ఆన్‌లైన్‌లో ఉంటాను. అయితే నేను ఓవర్ క్వాలిఫైడా..? " అని ఫన్నీగా ఒకరు కామెంట్ పెట్టారు. " కాలం మారింది. సోషల్ మీడియా అధికంగా వాడటం గతంలో ప్రమాదకరం అనేవారు. ఇప్పుడు ఫుల్ టైమ్ జాబ్ లభిస్తోంది " అని ఇంకొకరు పోస్ట్ చేశారు. "ఎక్కువ టైం స్క్రీన్ చూస్తే .. ఇప్పుడు జీతం లభించనుంది " అంటూ మరొకరు స్పందించారు. ఇలా చాలామంది స్పందిస్తున్నారు.

### డూమ్ స్క్రోలర్ అంటే ?

ఎక్కువ సమయంలో ఫోన్ స్క్రీన్ స్క్రోల్ చేస్తూ గడిపేవారిని డూమ్ స్క్రోలర్ అని అంటారు. ముఖ్యంగా వారు స్క్రోల్ చేసే వాటిలో ప్రతికూల, ఆందోళన కలిగించే స్టోరీస్ ఉంటాయి. తర్వాత కాలంలో ఆ పదానికి అర్థం మారింది. ఎక్కువ సమయం స్క్రీన్ చూసేవారిని ఎవరినైనా డూమ్ స్క్రోలర్‌గా పిలుస్తున్నారు. ఇక, డిజిటల్ మీడియా ఏజెన్సీ మాంక్ ఎంటర్‌టైన్‌మెంట్ వ్యవస్థాపకుల్లో ఒకరిగా రణవీర్ అల్హాబాదియా కూడా ఉన్నారు. అతడు కొన్ని నెలల క్రితం వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. ఓ హాస్య కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తిని తల్లిదండ్రుల గురించి, శృంగారం పైన ప్రశ్నించి వివాదాల్లో చిక్కుకున్న సంగతి తెలిసిందే.

# ఉత్తర భారత్ హెరిటేజ్ టూర్..!



భారతదేశం గర్వించే అమృత్‌సర్ గోల్డెన్ టెంపుల్... దేశం కోసం ప్రాణాలర్పించిన జలియన్‌వాలా బాగ్. సైనిక వందనంతో గౌరవించే వాఘా%-% అట్టారి సరిహద్దు... పంజాబ్ ప్రాణత్యాగాల నిలయం జంగ్ ఈ ఆజాదీ. వ్యర్థాలను అర్థవంతం చేసిన చండీగఢ్ రాక్ గార్డెన్... భగవద్గీత బోధనక్షేత్రం హరియాణా కురుక్షేత్రం. బహాయీ ధ్యానమందిరం ఢిల్లీ లోటస్ టెంపుల్... భారతీయ లోహ ప్రావీణ్యత చిహ్నం ఐరన్ పిల్లర్. కృష్ణుడు పుట్టిన మధుర... ఆడిపాడిన బృందావనం... భారతీయుల ప్రేమ పొందిన ప్రపంచవింత తాజ్‌మహల్. ఉత్తర భారత వారసత్వాన్ని వారంలో ఒడిసి పట్టుకోవచ్చు.

### బంగారు మందిరం

గోల్డెన్ టెంపుల్ అనగానే గుర్తొచ్చే ప్రదేశం అమృత్ సర్. ఇటీవల తమిళనాడులో మరో గోల్డెన్ టెంపుల్ నిర్మాణం జరిగింది. కానీ ఇది 443 ఏళ్ల నాటి నిర్మాణం. దేశమెరిగిన బంగారపు మందిరం. దేశ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చిన ఆలయం కూడా. సిక్కుల ప్రార్థనామందిరం రాజకీయ సంక్లిష్టతలకు నెలవైంది. ఉగ్రవాద కార్యకలాపాలను నిలువరించే ప్రయత్నంలో భాగంగా ప్రధాని ఇందిరాగాంధీ 1984లో ఆపరేషన్ బ్లూ స్టార్‌కు ఆదేశాలిచ్చారు. ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాలు ఆమె హత్యకు దారి తీశాయి. ఈ గురుద్వారాని రోజుకు లక్షా యాభై వేల మంది సందర్శిస్తారని అంచనా. గురుద్వారా కమిటీ నిర్వహించే లంగార్ (భోజనశాల)లో భోజనం చేయాలి. ఇక్కడో విషయం లంగార్‌లో అందరూ సమానమే. సహపంక్తి భోజనం చేయాలి. ఎంతమంచి వచ్చినా, కాదనకుండా వడ్డిస్తారు. ఎంత తిన్నా పెడతారు కానీ వడ్డించుకున్న పదార్థాన్ని వృథా చేస్తే ఒప్పుకోరు. పూర్తిగా తినేవరకు ఒకరు వచ్చి ఎదురుగా నిలుచుంటారు. భోజనాన్ని గౌరవించాలనేది వారి నియమం. భోజనంతోపాటు వారి నియమాన్ని కూడా గౌరవించడం పర్యాటకుల ధర్మం. బంగారు గోపురం ఉన్న ప్రధాన ఆలయం సరోవరం మధ్యలో ఉంటుంది. ఆలయం ప్రధాన ద్వారం నుంచి లోపలికి వంతెన మీద రావాలి. ఈ గురుద్వారా పేరు హర్‌మందిర్ సాహిబ్. ఈ మందిర నిర్మాణాల సమూహం వరల్డ్ హెరిటేజ్ సైట్ గుర్తింపు కోసం యునెస్కో పరిశీలనలో ఉంది. ఈ మందిరంలో జాతిరత్నాలు పొదిగిన పై కప్పును కూడా పరిశీలనగా చూడాలి.

### బుల్లెట్ గాయాల గోడ

బ్రిటిష్ అధికారి జనరల్ డయ్యర్ కాల్పులు జరిపినప్పుడు బుల్లెట్‌లు తగిలి చిల్లులు పడిన గోడ ఉంటుంది. ఆ గోడకు 36 బుల్లెట్ గాయాలు ఇప్పటికీ కనిపిస్తాయి. 1919, ఏప్రిల్ నెల 13వ తేదీ, బైశాఖీ పండుగరోజు జరిగిందా దుర్ఘటన. డయ్యర్ భారతీయుల మీద కాల్పులు జరపడానికి ముందు బయటకు వెళ్లడానికి అనుమతించిన చిన్న ద్వారాన్ని కూడా చూడవచ్చు. ఆ కాల్పుల్లో మరణించిన వారి స్మారక నిర్మాణం, అమర జ్యోతి చుట్టూ దేశం కోసం ప్రాణాలొడ్డిన వారి ముఖాల అమరిక అద్భుతంగా ఉంటుంది. వారిని చూస్తుంటే గుండె బరువెక్కుతుంది. ఆ ఘటనలో మరణించిన వారిలో 120 మంది మృత దేహాలు ఒక బావిలో లభించాయి. ఏడు ఎకరాల ప్రదేశంలో అడుగడుగునా స్వాతంత్ర్య పోరాటంలో చోటు చేసుకున్న మౌనరోదనకు ఆనవాలుగా కనిపిస్తుంది.

### సమర జ్ఞాపకం

జంగ్ ఈ ఆజాదీ అనే ప్రదేశాన్ని చరిత్ర పాఠంలో చదివి మర్చిపోయి ఉంటాం. ఇది స్వాతంత్ర్య సమరంలో కీలకపాత్ర పోషించిన ప్రదేశం. ఈ స్మారక భవనం పంజాబ్ రాష్ట్రం, జలంధర్ నగరానికి సమీపంలో కర్‌తార్‌పూర్ పట్టణంలో ఉంది. భారత స్వాతంత్ర్య సమరంలో పంజాబ్ వాసులు నిర్వహించిన పాత్ర, వారి ప్రాణత్యాగాలకు గౌరవ చిహ్నంగా పదేళ్ల కిందట నిర్మించారు. చరిత్రకారులు, పాత్రికేయులు, మేధావులు సమగ్రంగా అధ్యయనం చేసి దీనికి రూపకల్పన చేశారు.

### రాకింగ్ రాక్స్

వేస్ట్ మేనేజ్‌మెంట్ అవసరాన్ని తెలియచేసే ప్రదేశం ఇది. నలభై ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఈ గార్డెన్‌లో పరిశ్రమల వ్యర్థాలు, ఇంట్లో వాడి పారేసిన వస్తువులతో ఆకర్షణీయమైన కళారూపాలను తయారు చేశారు. ఇక్కడున్న వాటర్ ఫాల్స్ కూడా మానవ నిర్మితమే. సృజనాత్మకత, ఆచరణాత్మకత ఉంటే ఏ వస్తువూ వ్యర్థం కాదు, వృథాగా పారేయడం ఉండదు. అందమైన కళాఖండం అవుతుందనడానికి ప్రత్యక్ష ఉదాహరణ ఇది. ఈ గార్డెన్ అంతా తిరిగి చూసి ఇంటికి వచ్చిన తరవాత ఇంట్లో వాడకుండా అటకమీద పెట్టిన వస్తువులకు ఒక రూపమిచ్చే ఆలోచనలు మెదడులో పూస్తాయి.

### గీత బడి కురుక్షేత్రం

శ్రీకృష్ణుడు భగవద్గీత బోధించిన నేల ఇది. కురుక్షేత్ర అనగానే కురు - పాండవుల యుద్ధక్షేత్రంగానే గుర్తొస్తుంది. కురుక్షేత్రలో యుద్ధం జరిగిన ప్రదేశాన్ని స్థానికులు ధర్మక్షేత్రగా చెప్పుకుంటారు. అర్జునుడికి శ్రీకృష్ణుడు గీత బోధించిన ప్రదేశంలో ప్రస్తుతం మ్యూజియం ఉంది. కురుక్షేత్ర పట్టణం హరియాణ రాష్ట్రంలో ఉంది. ఇక్కడ పర్యాటకులు చూడాల్సిన ప్రదేశాలు చాలానే ఉన్నాయి. బ్రహ్మ సరోవర్, జ్యోతిసర్, కురుక్షేత్ర పనోరమ అండ్ సైన్స్ సెంటర్, శ్రీకృష్ణ మ్యూజియం, స్థానేశ్వర్ మహాదేవ్ ఆలయం, భీష్మకుండ్, కర్ణ లేక్, కల్పనా చావ్లా ప్లానిటేరియమ్, సూఫీ సన్యాసి షేక్ చిల్లీ టూంబ్ ముఖ్యమైనవి. ఇతడు మొఘల్ పాలకుడు ఔరంగజేబు సోదరుడు దారాషుకో గురువు. తన ఆధ్యాత్మిక గురువు గౌరవార్థం దారాషుకో దీనిని నిర్మించాడు. ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను ?లిన నిర్మాణం కావడంతో దీనిని హరియాణా తాజ్‌మహల్ అంటారు.

### లోటస్ టెంపుల్

నిశ్శబ్దంమైన ఆలయం ఇది. టెంపుల్ అంటే ఇక్కడ ఏ దేవతా విగ్రహమూ ఉండదు. ధ్యానం చేసుకోవడమే ప్రధానంగా రూపొందిన బహాయీ ప్రార్థన మందిరం. సర్వమానవ సమానత్వం, మానవత్వమే మతం అనే గొప్ప ఆధ్యాత్మిక భావనతో ఏర్పడిన మతం ఇది. బహాఉలాహ్ అనే తత్వవేత్త ఇరాన్‌లో 19వ శతాబ్దంలో రూపొందించిన భావజాలం ఇది. అందుకే దీనికి బహాయి మతంగా పేరు వచ్చింది. అరవిరిసిన కలువపువ్వును తలపిస్తుంది. కాబట్టి లోటస్ టెంపుల్‌గా వ్యవహారంలోకి వచ్చింది. ఇది ఒక నిర్మాణ అద్భుతం. 2500 సీటింగ్ క్?సిటీ ఉన్న విశాలమైన నిర్మాణం. ఎక్కడా పిల్లర్ ఉండదు. మెయింటెనెన్స్ చాలా బాగుంటుంది. మతాలు, కులాలు, స్థాయీ బేధాలు లేకుండా అందరూ ఒకే వరుసలో వెళ్లాలి. ధ్యానం చేసుకుని బయటకు రావాలి. పర్యాటకులకు ధ్యానం చేసుకోగలిగినంత సమయం ఉండదు. కాబట్టి పది నిమిషాల సేపు కళ్లు మూసుకుని ఆ ఫీలింగ్‌ని ఎక్స్‌పీరియెన్స్ చేసి రావడమే జరుగుతుంది.

### ఢిల్లీ పేరిలా వచ్చింది!

కుతుబ్ మినార్‌ను వరల్డ్ హెరిటేజ్ సైట్‌గా గుర్తించింది యునెస్కో. ఢిల్లీ శివారులోని మెహ్రౌలీలో ఉంది. లాల్ కోట శిథిలాల మీద నిర్మించిన కట్టడం అని చెబుతారు. ఢిల్లీకి ఆ పేరు ఎలా వచ్చిందో చెప్పే ఆధారాలు స్పష్టంగా లేవు. కానీ కుతుబ్ మినార్ ఉన్న ప్రదేశంలో లాల్ కోట ఉండేదని, అది ఢిల్లిక రాజ్య రాజధాని అని చెబుతారు. అదే దిల్లీగా వాడుకలోకి వచ్చింది. బ్రిటిష్ ఉచ్చారణలో డిల్లీగా మారింది. కుతుబ్‌మినార్ ప్రాంగణం అంతా తిరిగి చూస్తే ఒక భారీ కోట ఉండేదని నమ్మక తప్పదు. భారీ ప్రాకారాలు, గోడలు, వాటి నిర్మాణశైలి ప్రాచీనతకు అద్దం పడతాయి. కుతుబ్‌మినార్ కాంప్లెక్స్ ప్రాంగణంలో ఉన్న ఐరన్ పిల్లర్ చారిత్రక ప్రాధాన్యం కలిగినది మాత్రమే కాదు. మనదేశంలో ప్రాచీనకాలంలోనే లోహశాస్త్రం ఎంతగా అభివృద్ధి చెందిందో తెలియచేసే ప్రత్యక్ష ఉదాహరణ. శతాబ్దాలపాటు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఉన్నప్పటికీ ఆ ఐరన్ పిల్లర్‌కి తుప్పు పట్టలేదు. పేరుకు ఐరన్ పిల్లరే కానీ అనేక లోహాల మిశ్రమం. ఏ లోహాన్ని ఎంత మోతాదులో మిశ్రమం చేశారనేది పరిశోధకులకు, శాస్త్రవేత్తలకు కూడా అంతు పట్టడం లేదింకా. గుప్తుల కాలం నాటిది ఈ ఐరన్ పిల్లర్.

### అక్షరధామ్

ఇది స్వామి నారాయణ్ ఆలయం. నిర్మాణ అద్భుతాల్లో ఇది కూడా ఒకటి. మొత్తం తిరిగి చూడాలంటే కనీసం మూడు గంటలు పడుతుంది. అభిషేక మండపంలో నీటి చెంబులు వరుసగా ఉంటాయి. టికెట్ తీసుకున్న వాళ్లు వరుసలో వెళ్లి విగ్రహానికి అభిషేకం చేయవచ్చు. ఇది ఢిల్లీలో యమునా నది తీరాన ?ండవ నగర్‌లో ఉంది. శిల్పసౌందర్యం చాలా గొప్పగా ఉంటుంది. ఇక్కడ ఇతర ధార్మిక క్రతువులేవీ ఉండవు. దర్శనం, ధ్యానం, ఉల్లాసంగా గడపడమే ప్రధానం. పిల్లలు ఊయలలూగుతూ ఆడుకోవడానికి ఆటస్థలం కూడా ఉంది. విస్తారమైన గార్డెన్‌లున్నాయి. భారత్ ఉ?వన్‌లో స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలున్నాయి. అక్షరధామ్‌లోపలకు స్మార్ట్‌ఫోన్‌లు, కెమెరాలను అనుమతించరు. అయితే బ్యాక్‌డ్రాప్‌లో ఆలయ గోపురం కనిపించేటట్లు ఫొటో పాయింట్ ఉంది. అక్కడ కెమెరామన్ ఉంటాడు. ఈ టూర్ జ్ఞాపకంగా ఒక ఫొటో తీయించుకోవడం మరిచిపోవద్దు.

### మధుర మసీదు

మధుర ప్రయాణం ఆసక్తిగా సాగుతుంది. కానీ మధురకు చేరిన తర్వాత కృష్ణుడు పుట్టిన ప్రదేశాన్ని ప్రభుత్వాలు పెద్దగా పట్టించుకోలేదని, భక్తుల విశ్వాసాలకు తగినంత ప్రాధాన్యం పాలకులు ఇవ్వలేదనిపిస్తుంది. ఆలయం లోపల ఒక మందిరంలో రాధాకృష్ణుల పాలరాతి విగ్రహాలు ముచ్చటగా ఉంటాయి. దేవకీవసుదేవులను కంసుడు బంధించి ఉంచినట్లు చెప్పే చెరసాల కూడా ఇక్కడే ఉంది. భూగర్భంలో నిర్మించిన రాతి గోడల కట్టడంలోకి ఇరుకు మెట్లు దిగి లోపలికి వెళ్లాలి. కృష్ణుడు పుట్టిన ప్రదేశాన్ని కూడా చూడవచ్చు. క్రీస్తు పూర్వం నాటి నిర్మాణాలన్నీ ధ్వంసం అవుతూ, తవ్వకాల్లో బయటపడిన వస్తువులను నిక్షిప్తం చేసుకుంటూ పునర్నిర్మాణమవుతూ వచ్చింది. మొఘలు పాలకుడు ఔరంగజేబు శ్రీకృష్ణుడి జన్మస్థాన భవనాన్ని ఆనుకుని నిర్మించిన పెద్ద మసీదును కూడా చూడవచ్చు.

### యమునాతటిలో నల్లనయ్య

బృందావనమది అందరిదీ! గోవిందుడు అందరివాడే... అని ఆడుకోవడానికి ఆడుకోవడానికి అందమైన ప్రదేశం బృందావనం. గోవిందుడు సంచరించిన నేల మీద పర్యటన అనే భావనలోనే ఓ గొప్ప గిలిగింత ఉంటుంది. యమునానది తీరాన విస్తరించిన ఈ నేల మీద ఐదు వేల ఏళ్ల కిందట శ్రీకృష్ణుడు, బలరాముడు అనే పుణ్య పురుషుల బాల్యం గడిచిందని భక్తుల విశ్వాసం. ఇస్కాన్ నిర్మించిన భారీ ఆలయాలలో పౌరాణిక కథనాల్లో చోటుచేసుకున్న నాటి జ్ఞాపకాలకు నేటి రూపాలను మనం చూడగలుగుతున్నాం. మధుర నుంచి బృందావనానికి 15 కిమీల దూరం. మరో పది కిలోమీటర్ల దూరాన గోకులం ఉంది. విశ్రాంత జీవితంలో ప్రశాంతత కోసం ఇక్కడ కొంత కాలం నివసించవచ్చు. స్థానికులు మాట్లాడేది హిందీయే అయినా ఆ డైలక్ట్ దక్షిణాది వాళ్లు పుస్తకాల్లో నేర్చుకున్న హిందీకి ఏ మాత్రం సరి?లదు. మెల్లగా అలవాటు చేసుకోవాలి.

### భారతీయుల ప్రేమకు చిహ్నం


తాజ్‌మహల్ ను ఎన్నిసార్లు చూసినా మరోసారి చూడవచ్చనిపించే అద్భుతం. ఎంత చెప్పుకున్నా ఇంకా చెప్పుకోవడానికి కొన్ని వివరాలు మిగిలే ఉంటాయి. ఓ పాతికేళ్ల కిందట 'తాజ్‌మహల్ గొప్ప నిర్మాణమే కానీ ఫొటోలో కనిపించినంత అందంగా డైరెక్ట్‌గా చూసినప్పుడు కనిపించదు' అనేవారు. అది నాటి మాట. యూపీలో యమునానది తీరాన ఫ్యాక్టరీలున్నప్పుడు వాటి కాలుష్యం కారణంగా తెల్లటి పాలరాయి పసుపు రంగులోకి మారింది. ఫ్యాక్టరీలను తొలగించిన తర్వాత ప్రమాదం తగ్గినప్పటికీ దశాబ్దంపాటు తాజ్‌మహల్ పసుపు వర్ణంలోనే ఉండింది. అలాగే ప్రపంచంలోని ఏడు అద్భుతాల్లో స్థానం పొందింది కూడా. యూఎస్ అధ్యక్షుడు ట్రంప్ మనదేశంలో పర్యటించడానికి ముందు తాజ్‌మహల్ పాలరాయికి పాలిష్ పెట్టడం జరిగింది. అప్పటి నుంచి తాజ్ మహల్ తెల్లగా మెరుస్తోంది. తాజ్ మహల్ 42 ఎకరాల్లో విస్తరించి ఉంది. నాలుగు వైపులా ఉన్న తోటలను పరిశీలనగా చూస్తే చార్‌బాగ్ ఏర్పాటులో మొఘలులు ఎంత నిశితంగా ఉండేవారో అర్థమవుతుంది. మొక్కలు, గుబుర్ల వరుస స్కేలు పెట్టి గీచినట్లు ఉంటుంది. మనకు తాజ్‌మహల్ అంటే ఎంత ప్రేమంటే... 2007లో జరిగిన న్యూ సెవెన్ వండర్స్ ఆఫ్ ద వరల్డ్ పోటీలో తాజ్‌మహల్‌కు ఓట్లేసి గెలిపించుకున్నాం.

# తెలివిగా ఆలోచించండి.. ఆరోగ్య బీమా కొనుగోలులో ఈ తప్పులు చేయవద్దు!

ఆరోగ్య బీమాను కొనేటప్పుడు మన శ్రేయస్సు, ఆర్థిక స్థితిగతులు, అవసరాలను తప్పక దృష్టిలో పెట్టుకోవాలి. వీటన్నిటికీ భద్రత లభించేలా ఓ చక్కని నిర్ణయం తీసుకోవాలి. అప్పుడే బీమా ధీమా దొరుకుతుంది. అయితే చాలామంది అవగాహన లేమితో ఆరోగ్య బీమాలను కొంటున్నారు. తద్వారా పాలసీ ప్రయోజనాలకు దూరమైపోతున్నారు. ఆరోగ్య బీమాను కొనేటప్పుడు మన శ్రేయస్సు, ఆర్థిక స్థితిగతులు, అవసరాలను తప్పక దృష్టిలో పెట్టుకోవాలి. వీటన్నిటికీ భద్రత లభించేలా ఓ చక్కని నిర్ణయం తీసుకోవాలి. అప్పుడే బీమా ధీమా దొరుకుతుంది. అయితే చాలామంది అవగాహన లేమితో ఆరోగ్య బీమాలను కొంటున్నారు. తద్వారా పాలసీ ప్రయోజనాలకు దూరమైపోతున్నారు. కానీ అత్యవసర సమయాల్లోనే ఆ విషయాన్ని గ్రహిస్తున్నారు. క్లెయిముల తిరస్కరణ, తక్కువ కవరేజీల వంటివి.. ఎక్కువమంది ఎదుర్కొంటున్న సమస్యలు. అందుకే మీ వైద్య ఖర్చులను అధిగమించడానికి సరైన పాలసీనే అన్నివిధాలా ఎంచుకోవాలి. అప్పుడే మీతోపాటు మీపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు శ్రీరామ రక్ష. మరి నిపుణులు ఏం సూచనలు చేస్తున్నారంటే.. ప్రస్తుతం దేశంలో వైద్య ఖర్చులు బాగా పెరిగిపోయాయి. అందుకే సరైన పాలసీ అనేది ఆప్షన్ కాదు.. అవసరం. తగిన పాలసీతో దవాఖాన ఖర్చులన్నింటి నుంచి బయటపడవచ్చు. కాబట్టి మీరు కొనే ఆరోగ్య బీమా కవరేజీ ఎక్కువగా ఉండేలా చూసుకోండి. అందుకు మీ ఆరోగ్య అవసరాలను మదించండి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం, వారి వయసు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఓ నిర్ణయం తీసుకుంటే తగు పాలసీ లభిస్తుంది.

**వెయిటింగ్ పీరియడ్**


ఆరోగ్య బీమా పాలసీదారులు వెయిటింగ్ పీరియడ్‌ను తక్కువగా అంచనా వేస్తారు. ప్రస్తుత ఆరోగ్య సమస్యలు,మెటర్నిటీ ప్రయోజనాలకుండే వెయిటింగ్ పీరియడ్ ఎంత? అన్నది చూసుకోవాలి. సాధారణంగా 2 నుంచి 4 ఏండ్లు ఆగితేగానీ కొన్ని ప్రయోజనాలు అందవు. కాబట్టి ఆరోగ్య బీమా కొనేటప్పుడు సదరు పాలసీలో అన్ని ఆరోగ్య సమస్యలకు కావాల్సిన చికిత్సలుపొందేలా కవరేజీ ఉందా? లేదా? ఎన్నేండ్లు ఆగితే కవరేజీ వస్తుంది? అన్నది తెలుసుకోవాలి



**ప్రీమియం**

తక్కువ ప్రీమియం అనగానే త్వరపడి ఆరోగ్య బీమాలను తీసుకోవద్దు. ప్రీమియం తక్కువగా ఉంటే బీమా ప్రయోజనాలు, కవరేజీ కూడా తక్కువగానే ఉంటాయి. అలాగని ఎక్కువ ప్రీమియం చెల్లిస్తేనే సమగ్ర కవరేజీ వస్తుందని భావిస్తే.. మోసపోయే వీలున్నది. అందుకే మార్కెట్‌లో అందుబాటులో ఉన్న అన్ని ఆరోగ్య బీమా పాలసీల ధరలు, వాటి ద్వారా అందే ప్రయోజనాలను ఒక్కసారి సమీక్షించండి. అప్పుడు సరైన పాలసీని అందుబాటు ధరలకే కొనవచ్చు. 01నెట్‌వర్క్ హాస్పిటల్స్‌మనకు ఆరోగ్య బీమాను అందించే సంస్థ.. అన్ని దవాఖానలతో టైఅప్ అయ్యిందా? క్యాష్‌లెస్ సదుపాయాలున్న హాస్పిటల్స్‌ల్లోకి వెళ్లవచ్చా? అన్నదీ తెలుసుకోవాలి. నెట్‌వర్క్ హాస్పిటల్స్, క్యాష్‌లెస్ ఫెసిలిటీస్‌ను మరిస్తే తిప్పలు తప్పవు. ముఖ్యంగా మీకు దగ్గర్లోని ఆస్పత్రులు, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌ల్లో మీ పాలసీపై చికిత్సను తీసుకోవచ్చా? అన్నది చూసుకోవాలి. ఆరోగ్యం విషమిస్తే ఎంత తక్కువ సమయంలో వైద్యం అందితే అంత మంచిది మరి. కాబట్టి దగ్గర్లోని దవాఖానలకు వెంటనే వెళ్లిపోయేలా పాలసీలుండాలి. ఉచిత అంబూలెన్స్ సదుపాయం, డిశ్చార్జి తర్వాత వాడే మందుల ఖర్చు, రకరకాల వైద్య పరీక్షల ఖర్చుల్నీ పొందగలగాలి

# లాభమా?.. నష్టమా?.. పండుగ సీజన్‌లో నో-కాస్ట్ ఈఎంఐల వెనుక అసలు కథేంటి?




పండుగ సీజన్ వస్తోంది. వినాయక చవితి మొదలు దాదాపు రెండు నెలలపాటు వరుసగా పండుగలు రాబోతున్నాయి. దేశవ్యాప్తంగా ఓనమ్, నవరాత్రి, దసరా, దీపావళి ఇలా ఆగస్టు ఆఖరు నుంచి అక్టోబర్ వరకు కొద్ది రోజుల తేడాతో పండుగ వాతావరణమే ఉంటుందంతా. దీనికి తగ్గట్టుగానే మార్కెట్‌లో కూడా సందడి నెలకొంటుంది. పండుగ సీజన్ వస్తోంది. వినాయక చవితి మొదలు దాదాపు రెండు నెలలపాటు వరుసగా పండుగలు రాబోతున్నాయి. దేశవ్యాప్తంగా ఓనమ్, నవరాత్రి, దసరా, దీపావళి ఇలా ఆగస్టు ఆఖరు నుంచి అక్టోబర్ వరకు కొద్ది రోజుల తేడాతో పండుగవాతావరణమే ఉంటుందంతా. దీనికి తగ్గట్టుగానే మార్కెట్‌లో కూడా సందడి నెలకొంటుంది. ఇక ఆన్‌లైన్ మార్కెట్‌లో ఆఫర్లు సరేసరి. ముఖ్యంగానో-కాస్ట్ ఈఎంఐలు జిగేల్ జిగేల్ కస్టమర్లను ముంచెత్తుతూఉంటాయి. అయితేమనకు ఇవి లాభమా?.. నష్టమా!..

**ఇదీ సంగతి..**

అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో, మింత్రా ఇలా అనేక ఆన్‌లైన్ షాపింగ్ వేదికల్లో పండుగ సీజన్ వచ్చిందంటే చాలు ఎక్కడలేని ఆఫర్లు కనిపిస్తాయి. కస్టమర్లను టెంప్ట్ చేసేలా ఉంటాయవి. వీటిలో పలు ఈఎంఐ ఆఫర్లు, ప్రధానంగా నో-కాస్ట్ ఈఎంఐ ఆఫర్లు దర్శనమిస్తుంటాయి. ఎస్బీఐ, యాక్సిస్, ఐసీఐసీఐ, కొటక్ మహీంద్రా, ఫెడరల్, హెచ్‌డీఎఫ్‌సీ తదితర బ్యాంకులతోపాటు బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి నాన్ బ్యాంకింగ్ సంస్థలూ వీటిని అందిస్తాయి. అయితే మీరు చేసే లావాదేవీకి సంబంధించి ఉన్న డాక్యుమెంట్లను పూర్తిగా చదివితే ఉత్తమం. ఉదాహరణకు మ్యూచువల్ ఫండ్ ప్రకటనల్ని చూస్తే.. 'మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు మార్కెట్ రిస్క్‌లకు లోబడి ఉంటాయి. స్కీంకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను జాగ్రత్తగా చదవండి' అని ఉంటుంది.దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు డాక్యుమెంట్లలో ఏముందనేది తెలుసుకోవడం ఎంత ముఖ్యమోనని. కనుక మనకు తెలియని కొన్ని చార్జీలు కూడా ఈ నో-కాస్ట్ ఈఎంఐలకు జత కలిసి ఉండొచ్చు. అన్నిసార్లూ ఇలాగే ఉంటుందనేది కాదు. కానీ ముందే పరిశీలించడం తెలివైన పని. మీరు కొనే వస్తువు ధరను మీరు ఎంచుకున్న నెలలతో భాగించండి. ఆ వచ్చేదే ఈఎంఐగా ఉంటే సమస్య లేదు. అంతకన్నా ఎక్కువగా ఉంటే ఏవేవో చార్జీలు పడ్డాయన్నమాటే. ఆయా బ్యాంకులనుబట్టి ఇవి రూ.199 నుంచి రూ.299దాకా ఉంటాయి. అలాగే ప్రాసెసింగ్ ఫీజులుంటాయి. వీటిపై జీఎస్టీ సైతం పడుతుంది. ఇక ఒక్క ఈఎంఐ చెల్లించకపోయినా.. ఆలస్య రుసుములు, జరిమానాలు, వడ్డీలు విధిస్తారు. పైగా క్రెడిట్ స్కోర్ దెబ్బతింటుంది.సంప్రదాయ మార్కెట్‌లో..ఈఎంఐల్లో కాకుండా ఒకేసారి నగదు చెల్లించి కొనే వీలుంటే.. ఒక వస్తువుపై ఆన్‌లైన్‌లో కనిపించే ధరకన్నా మన దగ్గర్లోని దుకాణాలు లేదా ఆయా స్టోర్లలోనే దాని రేటు తక్కువగా ఉంటుంది. అందుకే ఏదైనా వస్తువును ఆన్‌లైన్‌లో షాపింగ్ చేయాలనుకుంటే మార్కెట్‌లో రేట్లు ఎలా ఉన్నాయి? అన్నది చూసుకోవాలి. దుకాణదారులతో బేరమాడితే ఇంకా తక్కువకు వచ్చే వీలున్నది. పైగా ప్రాసెసింగ్ ఫీజులు, ఇతర అనవసరపు చెల్లింపులకు తావులేకుండా డీల్ చేసుకోవచ్చు. కాబట్టి ఈ పండుగ సీజన్ షాపింగ్‌ను పక్కాగా ప్లాన్ చేసుకోండి. బయట మార్కెట్‌లో, ఆన్‌లైన్‌లో ఏయే ధరలున్నాయి అన్నది చూసుకోండి. బ్యాంక్ క్రెడిట్, డెబిట్ కార్డులపై లభించే ఆఫర్లనూ గమనించి ముందుకెళ్తే మరింత లాభదాయకం

# అనిల్ అంబానీకి పెరుగుతున్న కష్టాలు..! ఫ్రాడ్‌గా ప్రకటించిన బ్యాంక్ ఆఫ్ ఇండియా..!




పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకి కష్టాలు పెరుగుతున్నాయి. దివాళా తీసిన రియలన్స్ కమ్యూనికేషన్ అకౌంట్లను ఎస్‌బీఐ బ్యాంక్ ఫ్రాడ్‌గా ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా బ్యాంక్ ఆఫ్ ఇండియా సైతం కంపెనీ అకౌంట్స్ మోసపూరితమని ప్రకటించింది. పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకి కష్టాలు పెరుగుతున్నాయి. దివాళా తీసిన రియలన్స్ కమ్యూనికేషన్ అకౌంట్లను ఎస్‌బీఐ బ్యాంక్ ఫ్రాడ్‌గా ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా బ్యాంక్ ఆఫ్ ఇండియా సైతం కంపెనీ అకౌంట్స్ మోసపూరితమని ప్రకటించింది. ఇందులో మాజీ డైరెక్టర్, పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ పేరు సైతం ఈ కేసులో చేర్చింది. రెగ్యులేటరీ ఫైలింగ్స్ ప్రకారం.. బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా ఈ రుణ ఖాతాను మోసపూరితంగా ప్రకటించింది. 2016లో నిధుల దుర్వినియోగం జరిగిందని ఆరోపించింది. ప్రభుత్వ యాజమాన్యంలోని బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆగస్టు 2016లో రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు మూలధనం, నిర్వహణ వ్యయాన్ని అవసరాలను తీర్చడానికి రూ.700 కోట్ల రుణాన్ని మంజూరు చేసింది. ఆర్‌కామ్, రిలయన్స్ టెలికామ్, అంబానీ అకౌంట్లను ఫ్రాడ్ అకౌంట్లుగా నిర్ధారించింది. మంజూరు చేసిన రుణాలను ఇతర మార్గాలకు మళ్లించడం, నిబంధనలు పాటించలేదని పేర్కొంది.ఈ కంపెనీతో సంబంధాలు ఉన్న కొంత మందికి నోటీసులు పంపించినట్లు చెప్పింది. ఈ మేరకు ఆగస్టు 22, 2025 రోజున ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో రిలయన్స్ కమ్యూనికేషన్స్ వెల్లడించింది. ఆగస్టు 8వ తేదీన తమకు నోటీసులు అందినట్లు తెలిపింది. నోటీసుల ప్రకారం.. రూ.724.78 కోట్ల రుణాలకు సంబంధించి రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ లోన్ అకౌంట్లు, అనిల్ ధీరూభాయ్ అంబానీ, మంజారి ఆశిష్ కాకెర్‌లను ఫ్రాడ్‌గా పేర్కొంది. 2017, జూన్ 30 నాటికే నిరర్థక ఆస్తులుగా నిర్ణయం తీసుకున్నారని.. ఈ విషయంపై రుణ గ్రహీతలు, గ్యారెంటీ ఇచ్చిన వారికి సమాచారం అందిస్తూ వచ్చామని.. అయినప్పటికీ ఆ విషయాన్ని వారు పట్టించుకోలేదని పేర్కొంది. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది జూన్‌లో ఎస్‌బీఐ సైతం అకౌంట్లను మోసపూరితమని ప్రకటించిన విషయం తెలిసిందే. రుణాల నిబంధనలు ఉల్లంఘించడం ద్వారా బ్యాంకు నిధులను దుర్వినియోగం చేసినట్లుగా ఆరోపణలు వచ్చాయి.ఎస్‌బీఐ ఫిర్యాదు మేరకు సీబీఐ శనివారం రిలయన్స్ కమ్యూనికేషన్, అంబానీ నివాసానికి సంబంధించిన ప్రాంగణాల్లో సోదాలు నిర్వహించింది. ఆసియాలోనే ధనవంతుడైన ముకేశ్ అంబానీ తమ్ముడైన అనిల్ అంబానీపై ఎస్‌బీఐని మోసం చేశారన్న ఫిర్యాదు అందిందని పేర్కొంది. అనిల్ అంబానీ ప్రతినిధి వివరణ ఆరోపణలను ఖండించారు. ఎస్‌బీఐ దాఖలు చేసిన ఫిర్యాదు పది సంవత్సరాల కంటే పాత విషయాలకు సంబంధించిందని.. ఆ సమయంలో అంబానీ కంపెనీకి నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్నారని.. కంపెనీ రోజువారీ నిర్వహణలో ఎలాంటి పాత్రలేదని పేర్కొన్నారు. అయితే, రిలయన్స్ కమ్యూనికేషన్స్ కంపెనీకి ఎస్‌బీఐ రూ. 2,227.64 కోట్లు రుణాలు ఇచ్చింది. 2016 ఆగస్టు 26 నుంచి వడ్డీ, ఖర్చులు అదనం కాగా.. రూ.786.52 కోట్ల బ్యాంక్ గ్యారెంటీ సైతం ఉన్నది. ఈ క్రమంలో ఆ కంపెనీని, ప్రమోటర్ అనిల్ అంబానీ అకౌంట్లను ఫ్రాడ్‌గా ఎస్‌బీఐ ప్రకటించింది

# జియో, ఎయిర్ టెల్‌లకు షాక్

## చవక ప్లాన్ తీసుకొచ్చిన బీఎస్ఎన్ఎల్

## రూ. 147 రీఛార్జ్‌తో నెల రోజుల ప్లాన్

## 30 రోజుల పాటు అపరిమిత వాయిస్ కాల్స్

## 10 జీబీ డేటా వినియోగించుకునే అవకాశం

జియో, ఎయిర్ టెల్ వంటి ప్రైవేట్ టెలికాం సంస్థలు తమ టారిఫ్‌లను పెంచుతూ, కనీస రీఛార్జ్ ప్లాన్‌ల ధరలను సవరిస్తున్న ప్రస్తుత తరుణంలో, ప్రభుత్వ రంగ సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) తన వినియోగదారులకు ఒక శుభవార్త అందించింది. సామాన్యులను దృష్టిలో ఉంచుకుని అత్యంత చవకైన రీఛార్జ్ ప్లాన్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. కేవలం రూ. 147కే నెల రోజుల వ్యాలిడిటీతో కొత్త ప్లాన్‌ను ప్రవేశపెట్టింది.ఈ ప్లాన్ వివరాల్లోకి వెళ్తే, రూ. 147 తో రీఛార్జ్ చేసుకున్న కస్టమర్లకు 30 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. ఈ నెల రోజుల పాటు దేశంలోని ఏ నెట్‌వర్క్‌కైనా అపరిమితంగా వాయిస్ కాల్స్ చేసుకునే సౌకర్యం ఉంటుంది. దీంతో పాటు 10 జీబీ హై-స్పీడ్ డేటాను కూడా అందిస్తున్నారు. రోజుకు సుమారు ఐదు రూపాయల ఖర్చుతో వినియోగదారులు ఈ ప్రయోజనాలను పొందవచ్చు.అయితే, ఈ ప్లాన్‌లో ఒక పరిమితి ఉంది. కేటాయించిన 10 జీబీ డేటా వినియోగం పూర్తయిన తర్వాత ఇంటర్నెట్ వేగం 40 కేబీపీఎస్‌కు తగ్గిపోతుంది. అందువల్ల, అధికంగా




ఇంటర్నెట్ వాడే వారికి ఈ ప్లాన్ అంతగా సరిపోకపోవచ్చు. కానీ, ప్రధానంగా వాయిస్ కాల్స్ ఎక్కువగా మాట్లాడుతూ, పరిమితంగా డేటా వాడే వారికి ఇది ఒక అద్భుతమైన ఆప్షన్‌గా నిలుస్తుంది. పెరుగుతున్న రీఛార్జ్ ధరల నేపథ్యంలో బీఎస్ఎన్ఎల్ తీసుకొచ్చిన ఈ ప్లాన్ బడ్జెట్ వినియోగదారులను ఆకట్టుకుంటోంది.

# మొరాయించిన ఎయిర్‌టెల్ సేవలు.. కంపెనీపై యూజర్ల ఆగ్రహం..!


భారతీ ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ మరోసారి మొరాయించింది. ఈ సారి బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్ సహా పలు కీలక నగరాల్లో ప్రభావం కనిపించింది. ఈ నెల 8న ఢిల్లీ ఎన్‌సీఆర్ పరిధిలో ఎయిర్‌టెల్, జియో నెట్‌వర్క్ నిలిచిపోయిన విషయం తెలిసిందే. భారతీ ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ మరోసారి మొరాయించింది. ఈ సారి బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్ సహా పలు కీలక నగరాల్లో ప్రభావం కనిపించింది. ఈ నెల 8న ఢిల్లీ ఎన్‌సీఆర్ పరిధిలో ఎయిర్‌టెల్, జియో నెట్‌వర్క్ నిలిచిపోయిన విషయం తెలిసిందే. దాంతో కాల్స్, ఎస్ఎంఎస్, ఇంటర్‌నెట్ సేవలు స్తంభించాయి. డౌన్‌డిటెక్టర్ నుంచి వచ్చిన డేటా ప్రకారం.. మధ్యాహ్నం 12:15 గంటల ప్రాంతంలో ఫిర్యాదులు వచ్చాయి. 7,100 మందికి పైగా వినియోగదారులు ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ పనిచేయడం లేదని పేర్కొన్నారు. ఎయిర్‌టెల్ కస్టమర్ సపోర్ట్ హ్యాండిల్ ఎయిర్‌టెల్ కేర్స్ 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. 'తాత్కాలిక కనెక్టివిటీ సమస్య'గా పేర్కొంది. సమస్యను గంటలోగా పరిష్కారమవుతుందని పేర్కొంది.యూజర్లు తమ మొబైల్స్‌ను రీ స్టార్ట్ చేయాలని కంపెనీ సూచించింది. ఎయిర్ ట్వీట్‌లో 'ఈ అసౌకర్యానికి మమ్మల్ని క్షమించండి. ఈ సమస్య తాత్కాలిక కనెక్టివిటీ అంతరాయం కారణంగా జరుగుతుంది. దాదాపు ఒక గంటలో పరిష్కారమవుతుంది. మీ మొబైల్‌ను ఒకసారి రీస్టార్ట్ చేయండి' అని పేర్కొంది. నెట్‌వర్క్‌లో అంతరాయంపై సోషల్ మీడియా వేదికగా యూజర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఈ రోజు బెంగళూరులో ఎయిర్‌టెల్ ఇంటర్‌నెట్ నిలిచిపోయింది. కంపెనీ వినియోగదారులకు ముందుగానే తెలియజేయకూడదా?' అంటూ ఓ యూజర్ ప్రశ్నించాడు. మరొక యూజర్ 'గత 6 గంటలుగా ఎయిర్‌టెల్ పోస్ట్‌పెయిడ్ సేవలు నిలిచిపోయాయి. కాల్స్ రావడం లేదు. ఇంటర్నెట్ కూడా స్తంభించింది. కస్టమర్ కేర్ నుంచి కూడా స్పందన లేదు. దీనిపై %u=ూ×% చర్య తీసుకోవాలి' అంటూ డిమాండ్ చేశాడు

# ఉత్తుత్తి మాటలే.. కేంద్ర ప్రభుత్వ పన్ను సంస్కరణలతో ప్రయోజనం




అంతంతే దేశానికి, దేశ ప్రజలకు మరింత ప్రయోజనం చేకూర్చేందుకే ఈ సంస్కరణలంటూ ఊదరగొడుతూ వస్తున్న మోదీ సర్కారు.. గడిచిన 11 ఏండ్లలో తీసుకున్న ఏ నిర్ణయంతోనూ ఎవరికీ పెద్దగా ఒనగూరిన లాభమేమీ లేకపోవడం గమనార్హం. దేశానికి, దేశ ప్రజలకు మరింత ప్రయోజనం చేకూర్చేందుకే ఈ సంస్కరణలంటూ ఊదరగొడుతూ వస్తున్న మోదీ సర్కారు.. గడిచిన 11 ఏండ్లలో తీసుకున్న ఏ నిర్ణయంతోనూ ఎవరికీ పెద్దగా ఒనగూరిన లాభమేమీ లేకపోవడం గమనార్హం. ముఖ్యంగా పన్నుల విషయానికొస్తే.. కార్పొరేషన్, వ్యక్తిగత ఆదాయ పన్ను (ఐటీ)ల్లో కోతలు పెట్టినా.. సంపద పన్ను రద్దు చేసినా ఫలితం శూన్యమేనన్న అభిప్రాయాలున్నా యి. ఎల్‌టీసీజీ, కొత్త ఐటీ చట్టానిదీ ఇంతే.ఇదీ సంగతి..అన్నింటా తన వారికి, తన రాష్ట్రానికి పెద్దపీట వేయడం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకే చెల్లిందని చెప్పవచ్చు. గతంలో జరిగిన తన సౌదీ అరేబియా పర్యటనలో స్వరాష్ట్రం గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీలో ఆ దేశ సావరిన్ ఫండ్ పీఐఎఫ్ కార్యాలయం పెట్టేందుకు వీలుగా చట్టాన్నైతే సవరించేశారు మరి. డివిడెండ్, వడ్డీ, దీర్ఘకాలిక మూలధన లాభాలపై పన్నుల నుంచి పీఐఎఫ్‌కు మినహాయింపు కల్పించడం విశేషం.వినియోగం, సేవింగ్స్ పెరిగాయా?కేంద్రంలో మోదీ సర్కారు అధికారంలోకి వచ్చిన 2014-15 నుంచి 2024-25 వరకు ఈ పదేండ్లలో దేశ జీడీపీ కంటే డిమాండ్‌లో వాస్తవిక వృద్ధిరేటు సగటు తక్కువగానే ఉంటున్నది. జీడీపీ 6.2 శాతంగా ఉంటే.. వినియోగం వృద్ధి 6.1 శాతంగానే ఉన్నది. తయారీ రంగానిదీ ఇంతే. ఇక పొదుపు విషయానికొస్తే.

# లాభాల స్వీకరణకు అవకాశం! దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో కదలాడుతున్నాయి.



మునుపటి వారం ముగింపుతో చూస్తే గత వారం సెన్సెక్స్ 709.19 పాయింట్లు ఎగిసి 81,306.85 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 238.80 పాయింట్లు ఎగబాకి 24,870.10 వద్ద నిలిచింది. అంతకుముందు వారం కూడా సూచీలు లాభాల్లోనే స్థిరపడ్డాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో కదలాడుతున్నాయి. మునుపటి వారం ముగింపుతో చూస్తే గత వారం సెన్సెక్స్ 709.19 పాయింట్లు ఎగిసి 81,306.85 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 238.80 పాయింట్లు ఎగబాకి 24,870.10 వద్ద నిలిచింది. అంతకుముందు వారం కూడా సూచీలు లాభాల్లోనే స్థిరపడ్డాయి. ఈ నేపథ్యంలో వరుస లాభాల నడుమ మదుపరులు లాభాల స్వీకరణకు పెద్దపీట వేయవచ్చన్న అంచనాలైతే ఉన్నాయి. పైగా ఈ వారం ఎఫ్అండ్‌వో ఎక్స్‌పైరీ తేదీలు ఉండటం కూడా మదుపరుల ట్రేడింగ్‌ను ప్రభావితం చేయనున్నాయి.ఇక డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ, విదేశీ మదుపరుల పెట్టుబడులు ముఖ్యం. కొత్తగా రాబోయే ట్రంప్ టారిఫ్‌లూ కీలకమే. అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 24,500 పాయింట్ల స్థాయి కీలకం. దీనికి దిగువన ముగిస్తే 24,300 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్లను తగ్గిస్తామన్న సంకేతాలను ఇస్తున్నది. దీంతో సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 25,200-25,400 స్థాయికి వెళ్లవచ్చు.గమనిక..: స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
మంగళవారం 26 - 08 - 2025

# 'మహావతార్ నరసింహ' బ్లాక్‌బస్టర్ ట్రైలర్ చూశారా?



'మహావతార్ నరసింహ' సినిమా విడుదలై నెల కావస్తుంది. అయినప్పటికీ బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తుంది. ఇప్పటికే అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన ఇండియన్ యానిమేషన్ మూవీగా రికార్డ్ క్రియేట్ చేసింది. ఇప్పటి వరకు ఏకంగా రూ. 280 కోట్లకు పైగానే కలెక్షన్స్ రాబట్టింది. మూవీ భారీ విజయం అందుకోవడంతో తాజాగా మేకర్స్ కొత్త ట్రైలర్‌ను విడుదల చేశారు. అశ్విన్ కుమార్ దర్శకత్వంలో హెూంబలే ఫిల్మ్స్ సమర్పణలో శిల్పా ధవాన్, కుశల్ దేశాయ్, చైతన్య దేశాయ్ సంయుక్తంగా 'మహావతార్ నరసింహ' యానిమేటెడ్ చిత్రాన్ని తెరకెక్కించారు. జులై 25న విడుదలైన ఈ చిత్రం మొదటి రోజు నుంచి అద్భుతమైన స్పందన రావడంతో ప్రపంచవ్యాప్తంగా థియేటర్స్ నిండిపోయాయి. ఇప్పటికి కూడా కొన్ని చోట్ల విజయవంతంగా రన్ అవుతుంది.




# విశాల్ 35వ సినిమా 'మకుటం' టీజర్ రిలీజ్

ఇటీవల మదగదరాజ అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చి హిట్ అందుకున్న నటుడు విశాల్ మరో కొత్త సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆయన కెరీర్‌లో 35వ చిత్రంగా రాబోతున్న ఈ చిత్రానికి 'మకుటం' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను మేకర్స్ ఖరారు చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందం ఆదివారం ఒక ఆసక్తికరమైన టీజర్‌ను విడుదల చేసింది. ఈ సినిమాకు రవి అరసు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో విశాల్‌ను ఒక శక్తివంతమైన పాత్రలో చూపించారు. యాక్షన్ సన్నివేశాలు, గ్రాఫిక్స్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ చిత్రంలో విశాల్ సరసన దుషారా విజయన్ హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రముఖ నిర్మాణ సంస్థ సూపర్ గుడ్ ఫిల్మ్స్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. వారి బ్యానర్‌లో ఇది 99వ చిత్రం.




# యంగ్ హీరోయిన్ ప్రేమలో 'అర్జున్ దాస్' !





కోలీవుడ్ నటుడు అర్జున్ దాస్ ప్రేమలో పడ్డాడు. ఈమేరకు తమిళ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఖైదీ సినిమాలో విలన్‌గా నటించిన అర్జున్ దాస్ తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా దగ్గరయ్యాడు. ప్రస్తుతం ఓజీ సినిమాలో ఆయన కీలక పాత్రలో కనిపించనున్నారు. అయితే, ఒక యంగ్ హీరోయిన్‌తో అర్జున్ దాస్ ప్రేమలో ఉన్నారని నెట్టింట వైరల్ అవుతుంది. 2017లో వచ్చిన 'ఆక్సిజన్' సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన అర్జున్ దాస్.. మాస్టర్, విక్రమ్ చిత్రాలతో పాపులారిటీ తెచ్చుకున్నారు. అయితే, యంగ్ హీరోయిన్ ఐశ్వర్య లక్ష్మితో ప్రేమలో ఉన్నట్లు కోలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. వారిద్దరూ కలిసి ఒక వెబ్ సిరీస్ కోసం పనిచేస్తుండగా ఈ ప్రచారం జరుగుతుంది. కానీ, అర్జున్ దాస్ ఖండించారు. ఆపై ఐశ్వర్య లక్ష్మి కూడా తామిద్దరం మంచి స్నేహితులమంటూ వివరణ ఇచ్చారు. అయినప్పటికీ ప్రచారం మాత్రం ఆగడం లేదు. కొందరు మాత్రం నిప్పు లేనిదే పొగ రాదంటూనే వారి ప్రేమ నిజమేనంటూ చెప్పుకొస్తున్నారు. సరైన సమయం చూసి ప్రేమ గురించి అందరికీ తెలుపుతారంటూ పేర్కొంటున్నారు. బ్యాంకు ఉద్యోగిగా, రేడియో జాకీగా అర్జున్ దాస్ పనిచేయగా.. ఐశ్వర్య లక్ష్మి వైద్య విద్య పూర్తి చేశారు. ఐశ్వర్య లక్ష్మి తెలుగులో సత్యదేవ్‌తో గాడ్సే మూవీలో నటించారు. ప్రస్తుతం 'సంబరాల ఏటి గట్టు'లో సాయిధరమ్ తేజ్‌తో నటిస్తున్నారు. మట్టి కుస్తీ, కింగ్ ఆఫ్ కొత్త,పొన్నియిన్ సెల్వన్,థగ్ లైఫ్ వంటి భారీ చిత్రాల్లో ఆమె మెప్పించారు. కేరళలోని తిరువనంతపురంలో జన్మించిన ఈ బ్యూటీ తమిళ ఇండస్ట్రీలో చాలా సినిమాలు చేశారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332